సాక్షి 24|7
సూర్యాపేట
శుక్రవారం 5-1-2018

ఎడమ కాల్వ నీటి సరఫరా పరిశీలన



నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో నీటి సరఫరాను గురువారం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ సభ్యులతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కమిటీ సభ్యులు పరిశీలించారు. నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి మేజర్ తూము, జాన్‌పహాడ్ మేజర్ కాల్వను సందర్శించారు.

- నేరేడుచర్ల(హుజూర్‌నగర్) - 6లో


భూ రికార్డుల ప్రక్షాళన పూర్తయింది. జిల్లాలో రెవెన్యూ సిబ్బంది 169 బృందాలుగా ఏర్పడి 23 మండలాల్లో మూడు నెలల పాటు సర్వే నిర్వహించి భూముల లెక్కలు తేల్చారు. 8,86,080 ఎకరాల విస్తీర్ణం గల భూముల వివరాల పరిశీలన పూర్తి చేసి వీలైనంత వరకు వివాదాలను పరిష్కరించి తప్పులు లేని రికార్డుల తయారీలో నిమగ్నమయ్యారు. ప్రభుత్వ, వ్యవసాయ, వ్యవసాయేతర, దేవాలయ, అటవీ, వక్ఫ్ భూములు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో ఈ పరిశీలనలో తేలింది.

లెక్క తేలింది

జిల్లాలో స్పష్టత ఇచ్చిన భూమి
8.41లక్షల ఎకరాలు

- భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి
- 272 రెవెన్యూ గ్రామాల్లో సర్వే
- వివాదాస్పదమైన భూమి 44,214 ఎకరాలు
- ప్రభుత్వ ఆధీనంలో ఉన్నది 19,546 ఎకరాలు
- ఆన్‌లైన్‌లో నమోదు చేసే పనిలో అధికారులు
- ఇక పెట్టుబడి పథకానికి లైన్ క్లియర్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : రైతులకు పెట్టు బడి వ్యయం ఎకరానికి రూ.4వేలు అందించడానికి సరైన భూ రికార్డులు ఉండాలని ఆలోచించిన రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 15న రెవెన్యూ రికార్డుల నవీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లా సంయుక్త కలెక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ యంత్రాంగం డిసెంబర్ - మిగతా 2లో ▶



జిల్లాలో భూముల వివరాలు ఇలా.. (ఎకరాల్లో)

శిశుగృహ.. పాపాలపుట్ట

చిన్నారుల బరువుపై అధికారుల మాయమాటలు

- తక్కువ బరువు, అనారోగ్య సమస్యలతోనే మృతిచెందారని ప్రచారం
- శిశుగృహలో చేరేనాటికి పిల్లల బరువు రెండు కేజీల పైమాటే
- పౌష్టికాహార లోపంతో బరువు కోల్పోయిన చిన్నారులు
- టెట్రాపాలు వికటించడంతో మరింత క్షీణించిన ఆరోగ్యం
- ఆస్పత్రుల్లో ప్రాణాలతో పోరాడి మృత్యుఒడికి చేరిన వైనం



నల్లగొండ : అనాథ శిశువులను అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పించాల్సిన శిశుగృహ.. పాపాల పుట్టను తలపిస్తోంది. ముక్కుపచ్చలారని పసిమొగ్గలను పొట్టన పెట్టుకుంది. 'పౌష్టికాహార లోపమే' అన్న కఠోర వాస్తవాలను బయటి ప్రపంచానికి తెలియనివ్వకుండా మాయమాటలతో కప్పేస్తున్నారు. పాపపుణ్యాలు ఎరుగని 14మంది చిన్నారులు మృతిచెందడానికి అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన - మిగతా 2లో ▶

మృత్యు గృహ

శిశుగృహలో చిన్నారుల మరణాలకు సంబంధించి బరువు తక్కువ ఉండడమేనని అధికారుల ప్రచారం. కానీ శిశుగృహలో పిల్లలను చేర్పించేనాటికి రికార్డుల్లో నమోదైన బరువు వివరాలు 'సాక్షి' చేతికి చిక్కాయి.

14మంది చిన్నారుల హెల్త్ రిపోర్ట్ 10లో

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

- కలెక్టర్ సురేంద్రమోహన్ - వివరాలు 16లో

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ కె.సురేంద్రమోహన్ తెలిపారు. గురువారం పేట మండలం టేకుమట్లలోని ఊరచెరువు, పిల్లలమర్రిలోని శుభసముద్రం చెరువులను ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులకు ఆదాయం పెంచడంలో భాగంగా వృత్తినైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

- సూర్యాపేటరూరల్


మత్స్యకారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సురేంద్రమోహన్

తిరుమలగిరి కేజీబీవీ ప్రత్యేక అధికారిపై సస్పెన్షన్ వేటు

- సీఆర్‌పీపై కూడా..
- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

- వివరాలు 16లో

ఫోకస్

- వివరాలు 11లో

సాగు చేద్దామా.. సేంద్రియ పత్తి!

కళకళ

మార్కెట్లకు పోటెత్తిన ధాన్యం


సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లు

- ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు
- పేట, తిరుమలగిరి మార్కెట్లలో 12.16లక్షల క్వింటాళ్ల ఖరీదు
- మద్దతు కేంద్రాల వైపు కన్నెత్తి చూడని రైతులు

సూర్యాపేట వ్యవసాయం: వ్యవసాయ మార్కెట్లకు ధాన్యం పోటెత్తింది. ధాన్యం రాశులతో కళకళలాడుతున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌కంటే రెట్టింపు స్థాయిలో ఈ సారి రైతులు ధాన్యం తీసుకొచ్చారు. రబీ పనులు మొదలు కావడంతో ప్రస్తుతం ధాన్యం రాక కొంతతగ్గింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పేరుతో కొర్రీలు పెట్టడం.. సకాలంలో డబ్బులు ఖాతాల్లో జమ కావనే భావనతో రైతులు అటువైపు కన్నెత్తి చూడలేదు. ఖరీఫ్ సీజన్‌లో పండిన ధాన్యం రాక మార్కెట్లకు అక్టోబర్‌లో ప్రారంభమైంది. ఇప్పటి వరకు సూర్యాపేట వ్యవసాయ - మిగతా 2లో ▶



శిశుగృహ.. పాపాలపుట్ట

మొదటి పేజీ తరువాయి



టెట్రా పాల ప్యాకెట్లకు అనుమతిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వు ప్రతి

కారణమని తెలిసినప్పటికీ ఉన్నతాధి కారులు నోరుమెదపడం లేదు. చనిపోయిన పిల్లలు బరువు తక్కువ ఉన్నారని, అప్పు డే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టించకుండా శిశుగృహలో వదిలేస్తున్నారని విషయ ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి శిశుగృహలో చేర్పిస్తున్న పిల్ల బరువు రికార్డుల్లోకి ఎక్కించిన తర్వాతే వారి సం రక్షణ చర్యలు చేపడతారు. ఈ విధంగా చనిపోయిన 14 మంది పిల్లల బరువు శిశుగృహలో చేర్పించేనాటికే రెండు కేజీల పైబడి ఉన్నారు. ఒకరిద్దరు మినహా పిల్లలందరూ రెండు కేజీలు దాటి ఉన్నారు. అయితే కొన్నేళ్లుగా పోటుచేసుకొని వరుస మరణాలు ఆకస్మికంగా ఎందుకు జరిగాయా అనే కోణంలో ఆరాతీస్తే పౌష్టికాహార లోపమే ప్రధాన కారణమని తెలుస్తోంది. కొన్నేళ్లుగా అపోలో ఫార్మా నుంచి సరఫరా అవుతున్న జీరోలాక్ట్, లాక్టోజెన్ వంటి పాల డబ్బాలను వినియోగించిన అధికారులు ఉన్నపళంగా బంద్ చేశారు. ఆరు మాసాలు దాటిన పిల్లలకు వాడే సుప్రభాత్ టెట్రాపాల ప్యాకెట్లను ప్రయోగించారు. దీంతో శిశువుల ఆరోగ్యం క్షీణించి బరువు కోల్పోయారు. పిల్లలకు టెట్రాపాలు వాడాలని అధికారులే లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేశారు. వైద్యుల సలహాలను పాటించకపోవడం, తరచూ వైద్యులను మార్చడం, పిల్లలు చనిపోతున్న విషయాన్ని ఉన్నతాధికారుల వరకు వెళ్లనివ్వకుండా ఏకపక్ష నిర్ణయాలతో ప్రాణాలు తీశారు. మరణాలకు సంబంధించి అధి కారులు చేస్తున్న ప్రచారానికి, శిశుగృహలో పిల్లలను చేర్పించేనాటికి రికార్డుల్లో నమోదైన 11మంది పిల్లల బరువు వివరాలు 'సాక్షి' చేతికి చిక్కాయి. పౌష్టికాహారం నిలిపేసి, టెట్రాపాలు పట్టించడంతో అనారోగ్యానికి గురైన పిల్లలను వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పారు. అప్పటికే ఆరోగ్యం క్షీణించి బరువు కోల్పోయిన చిన్నారులు రోజుల తరబడి ఆస్పత్రుల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడి చివరకు మృత్యుఒడిలో చేరారు.

కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మ దినం సందర్భంగా ఆయన గురువారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. చిత్రంలో ఎంపీ బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

నీటి విడుదల పొడిగింపు

మిర్యాలగూడ : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటి విడుదలను రెండు రోజులపాటు పొడిగించినట్లు ఎన్‌ఎస్పీ ఎస్‌ఈ నర్సింహ, సీఈ నాగేశ్వర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి విడుదల ఈ నెల 5తో ముగియనున్నదని పేర్కొన్నారు. కానీ ఆయకట్టు రైతుల విజ్ఞప్తి మేరకు 6, 7తేదీలలో కూడ విడుదల చేస్తున్నామని, రైతులు నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లెక్క తేలింది

మొదటి పేజీ తరువాయి

15 నాటికే భూ రికార్డుల పరిశీలనను పూర్తి చేసింది. ఆ తర్వాత అంశాలవారీగా భూముల లెక్కలను తేల్చారు. జిల్లా వ్యాప్తంగా 23మండలాల్లోని 272 రెవెన్యూ గ్రామాల్లో 3,11,349 ఖాతా నంబర్లలో 8, 86, 080 ఎకరాల భూములను పరిశీలించారు. ఇందులో వ్యవసాయ భూములు 6,25,790 ఎకరాలు, వ్యవసాయేతర పట్టా భూములు 48, 749 ఎకరాలు, ప్రభుత్వ భవనాలు 83, 594 ఎకరాలలో, ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమి 32,662 ఎకరాలు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమి 19,546 ఎకరాలు, అటవీ భూమి 26,347 ఎకరాలు, దేవాలయ భూములు 4, 559 ఎకరాలు, వక్ఫ్ భూములు 651 ఎకరాలు ఉన్నట్లు గుర్తించారు.

ఆన్‌లైన్ నమోదు..

పరిశీలనలో భాగంగా ఎలాంటి వివాదం లేకుండా ఉన్న 2, 88,048 ఖాతా నంబర్లలో 8,41,865 ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే పనిలో ప్రస్తుతం రెవెన్యూ అధికారులు నిమగ్నమై ఉన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సంజీవరెడ్డి, డీఆర్‌ఓ యాదిరెడ్డి ఆధ్వర్యంలో రెండు టీమ్‌లు ఆన్‌లైన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే కోదాడ, సూర్యాపేట డివిజన్ రెవెన్యూ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి విధివిధానాలను వివరించారు. మరో పక్క వివాదంలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. కోర్టు కేసులు ఉన్న భూములు తప్ప మిగతా భూముల సమస్యలు మార్చిలోగా పరిష్కరించే పనిలో ఉన్నట్లు తెలుస్తున్నది.

ప్రక్షాళన తీరు ఇలా..

మండలాలు	23
రెవెన్యూ గ్రామాలు	279
జిల్లాలో భూ విస్తీర్ణం	8,86,080 ఎకరాలు
వివాదరహితమైనది	8,41,865 ఎకరాలు
వివాదాస్పదమైనది	44,214 ఎకరాలు
పరిశీలించిన ఖాతా నంబర్లు	3,11,349
వివాదరహిత ఖాతా నంబర్లు	2, 88,048
వివాదాస్పద ఖాతా నంబర్లు	23, 301

వ్యవసాయ పెట్టుబడి పథకానికి లైన్ క్లియర్..

భూరికార్డు ప్రక్షాళనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టదలచిన వ్యవసాయ పెట్టిపడి పథకానికి లైన్ క్లియర్ అయింది. జిల్లాలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు తెలియడంతో పెట్టుబడి వ్యయం అర్హులకు అందించేలా ఈ సర్వే ద్వారా సమగ్ర సమాచారం ప్రభుత్వం సేకరించగలిగినది. జిల్లా వ్యాప్తంగా 3,11,349 ఖాతా నంబర్లు ఉండగా 2, 88,048 ఖాతా నంబర్లు వివాదరహితంగా ఉన్నాయని అధికారులు లెక్క తేల్చారు. వివాదంలో ఉన్న 23, 301 ఖాతాలను పరిశీలించాల్సి ఉన్నది. అంటే వివాదం లేని 2, 88,048 మంది రైతులకు వచ్చే జూన్ మాసం నుంచి ఎకరాకు రూ. 4 వేల చొప్పున వ్యవసాయ పెట్టుపడి అందనున్నది. జిల్లా వ్యాప్తంగా 6,25,790 ఎకరాల భూమికి ఎకరాకు రూ. 4 వేల చొప్పున 250 కోట్ల రూపాయలను ఒక సీజన్‌కు అందించాల్సి ఉంటుంది.

మార్చి నాటికి వివాదాల్లేని రికార్డులు తయారు చేస్తాం



మూడు నెలలుగా భూ రికార్డుల శుద్ధీకరణలో రెవెన్యూ అధికారులు నిమగ్నమై ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు 1బీలను అందించి రికార్డులను పరిశీలించాం. మార్పులు, చేర్పులను పరిగణనలోకి తీసుకొని చిన్నచిన్న వివాదాలను పరిశీలించి ప్రస్తుతం ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ చేపడుతున్నాం. వివాదంలో ఉన్న భూములను త్వరలోనే పరిష్కరించి మార్చి నాటికి సమస్యలు లేని భూ రికార్డులను తయారు చేస్తాం.

సంజీవరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్

కళకళ

మొదటి పేజీ తరువాయి

మార్కెట్‌కు 7,65,966 క్వింటాళ్ల ధాన్యాన్ని రైతులు తీసుకువచ్చారు. అయితే గత ఖరీఫ్‌లో ఇదే సమయానికి 3,93,204 క్వింటాళ్ల ధాన్యం మాత్రమే ఈ మార్కెట్‌కు వచ్చింది. అలాగే తిరుమలగిరి మార్కెట్‌కు 4.50 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని రైతులు తీసుకురాగా గత ఖరీఫ్‌లో 2,90,651 క్వింటాళ్లు వచ్చింది. సూర్యాపేట మార్కెట్‌కు గత ఖరీఫ్ సీజన్‌లో వచ్చిన ధాన్యం కంటే ఇప్పుడు దాదాపు రెట్టింపు స్థాయిలో ధాన్యం రాగా తిరుమలగిరిలో గతం కంటే లక్షా అరవై క్వింటాళ్ల ధాన్యం అధికంగా వచ్చింది.

ధాన్యం వచ్చింది ఇలా..

ఈ సీజన్‌లో సూర్యాపేట వ్యవసాయమార్కెట్‌కు ఐ ఆర్ 64 రకం ధాన్యం 2,82,491 క్వింటాళ్లు, సాంబమసూరి 2,56,580 క్వింటాళ్లు, ఆర్ఎన్ఆర్ 1,72,735 క్వింటాళ్లు, మిగతా రకాలు 47,149 క్వింటాళ్లు వచ్చింది.

సాగు ఇలా..

జిల్లాలో ఖరీఫ్‌లో 60,421 హెక్టార్లలో వరి సాగు చేశా రు. సమయానుకూలంగా వర్షపాతం ఉండడంతో ఈ సారి కొంత మేర అధికంగా సాగైందని వ్యవసా య అధికారులు తెలిపారు. దిగుబడి బాగా వస్తుందనుకున్న తరుణంలో అధిక వర్షాలకు వరికి దోమపోటు ఆశించిందని దీంతో అనుకున్నంత దిగుబడి రాలేదని లేక పోతే మార్కెట్లకు ఇంకా అధిక ధాన్యం వచ్చేదని మార్కెటింగ్ అధికారులు తెలిపారు.

ఈ–నామ్‌తో పెరిగిన మార్కెట్ పనిదినాలు..

జిల్లాలో ఉన్న సూర్యాపేట, తిరుమలగిరి రెండు మార్కెట్లు జాతీయ వ్యవసాయ విధానం(ఈ–నామ్) తో అన్ని విభాగాలు కంప్యూటరీకరించబడ్డాయి. రైతు ధాన్యంతో మార్కెట్ గేటు దగ్గరికి వచ్చినప్పటి నుంచి రేటు లాట్ ఎంట్రీ, బిడ్డింగ్ అన్నీ కంప్యూటర్‌ద్వారా జరుగుతుండడం వల్ల పారదర్శకత పెరిగింది. రైతుల కు ఎక్కువ ధర లభిస్తుండడంతో పాటు ఎంత ధా న్యం వచ్చినా ఏ రోజు పనులు ఆరోజు పూర్తి కావడం వల్ల పనిదినాలు పెరగడంతో మార్కెట్లకు అత్యధిక ధాన్యం వచ్చిందని మార్కెట్ అధికారులు అంటున్నారు. గతంలో రైతులు తమ కల్లాల దగ్గరే ఎక్కువగా అమ్మకాలు జరిపే వారని, తూకాలలో మోసాలతోపాటు సమయానికి డబ్బులు రాక రాను రాను ఆ పద్ధతిలో మార్పుకనిపించి మార్కెట్లలో అమ్ముకోవడానికే రైతులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు

ఆకర్షించని మద్దతు కేంద్రాలు...

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో అక్టోబర్ నెలాఖరున చివ్వెంల, సూర్యాపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రెండు ధాన్యం మద్దతు కేంద్రాలతో పాటు జిల్లాలో అక్కడక్కడా మరో 14 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నాణ్యతా ప్రమాణాలకు అనుకూలంగా ఉన్న దొడ్డు రకం ధాన్యాన్ని మద్దతు ధర రూ. 1590కు ఈ కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నారు. కానీ ఇక్కడ తేమపేరుతో కొర్రీలు పెట్టడం.. సకాలంలో డబ్బులు రావన్న అపోహతో రైతులు ఈ కేంద్రాలకు ధాన్యం తీసుకురావడానికి ఆసక్తి చూపలేదు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు 7.50లక్షల క్వింటాళ్లకు పైగా ధాన్యం వస్తే ఆమార్కెట్‌లో ఏర్పాటు చేసిన చివ్వెంల పీఏసీఎస్ కేంద్రంలో 7,381 క్వింటాళ్లు, సూర్యాపేట పీఏసీఎస్ కేంద్రంలో కేవలం 2,989 క్వింటాళ్లను మాత్రమే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకున్నారు.

మధ్యలోనే మూత

కేంద్రాలలో తేమ శాతం పేరుతో కొర్రీలు పెట్టడం, అమ్ముకుంటే బ్యాంకుల్లో డబ్బులు సకాలంలోనే జమ చేయరనే అపోహలు రైతుల్లో ఉన్నాయి. దీంతో ఆ కేం ద్రాలవైపు వెళ్లకుండా మార్కెట్లోనే అమ్ముకున్నారు. రై తులనుంచి సహకారం లేకపోవడంతో మార్కెట్లలో ఏ ర్పాటు చేసిన కేంద్రాలను మధ్యలోనే మూసివేసారు.

మార్కెట్లలోనే అధిక ధరలు



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈ ఖరీఫ్‌లో వ్యవసాయ మార్కెట్లలోనే ధాన్యానికి అధిక ధర లభించింది. ఎప్పటి కప్పుడు ధరల మీద సమీక్ష చేస్తూ రైతులకు మద్దతు ధర అందే విధంగా చర్యలు తీసుకున్నాం. నాణ్యతా ప్రమాణాలు ఉన్న వాటికి మద్దతు ధర కంటే అధిక రేటు దక్కింది. ట్రేడర్ల మధ్య పోటీ తత్వం వల్ల ఈ ఖరీఫ్‌లో ధాన్యం అమ్ముకున్న రైతులకు వారి శ్రమకు తగ్గ ఫలితం దక్కింది. దీంతో అధికంగా రైతులు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకున్నారు.

- వై. వెంకటేశ్వర్లు,

8,86,080 ఎకరాల్లో సర్వే

నడిగూడెం : జిల్లాలో 8,86,080 ఎకరాల్లో రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ 90 శాతం సర్వే పూర్తయినట్లు జేసీ సంజీవరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి సమీక్ష నిర్వహించిన అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 8,41,865 ఎకరాలు స్పష్టంగా ఉన్నట్లు, మిగతా 44,215 ఎకరాల భూములు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. 7,80,986 సర్వే నంబర్లలో పూర్తి చేసినట్లు, 7,25,109సర్వే నంబర్లు స్పష్టంగా , మిగతా 55,877 సర్వే నంబర్లు పెండింగ్‌లో ఉన్నట్లు వివరించారు. సమావేశంలో కోదాడ ఆర్డీఓ భిక్షానాయక్, తహసీల్దార్ జె.శ్రీనివాస శర్మ, ఆర్ఐ. నిర్మల, తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ సంజీవరెడ్డి

ముగ్గురి బలవన్మరణం

- ఉరివేసుకొని ఇద్దరు, పురుగుల మందు తాగి ఒకరు..
- సంస్థాన్ నారాయణపురం, రామన్నపేట, మాడుగులపల్లి మండలాల్లో ఘటనలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గురువారం వేర్వేరు చోట్ల ముగ్గురు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఉరివేసుకొని ఇద్దరు, పురుగులమందు తాగి ఒకరు మృతిచెందారు. ఘటనల వివరాలు..


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

'సారీ ..అమ్మ, నాన్న చనిపోతున్నా..'

సంస్థాన్ నారాయణపురం(మునుగోడు) : 'సారీ..అమ్మ, నాన్నా నేను చనిపోతున్నాను' అంటూ తన నోట్‌బుక్‌లో రాసి ఇంటర్ విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని చిమిర్యాల లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆరుట్ల సోమయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రెండవ కూతురు కీర్తి(16) చౌటుప్పల్‌లోని చైతన్య కళాశాలలో సీఈసీ గ్రూప్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. చదువులో కూడా ప్రతిభావంతురాలు. కళాశాల స్థాయిలో షీ టీంలో సభ్యురాలు. గురువారం కళాశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంది. ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందింది. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కీర్తి తన నోటు బుక్‌లో సారీ..అమ్మ, నాన్నా నేను చనిపోతున్నాను అని రాసింది. మృతికి కారణాలు తెలియలేదు. ఎస్ఐ మల్లీశ్వరీ, ఏఎస్ఐ శ్రీనివాస్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి మందలించాడని..


బాలక్రిష్ణ మృతదేహం

రామన్నపేట(నకిరేకల్) : తండ్రి మందలించాడని మనస్తాపం చెందిన ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన బుధవారం రాత్రి మండలంలోని దుబ్బాక గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక గ్రామానికి చెందిన గట్టు లింగయ్యకు నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. జీవాలను(మేకలను) పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. చిన్న కుమారుడైన గట్టు బాలక్రిష్ణ(18) పదవ తరగతి వరకు చదివి తండ్రికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. వారం రోజులుగా మేకలను మేపడానికి ఆలస్యంగా విడుస్తుండడంతో ఈనెల 3న ఉదయం తండ్రి బాలక్రిష్ణను మందలించాడు. మధ్యాహ్న సమయంలో బాలక్రిష్ణ మేకలను గుంజల నుంచి విడిచి పక్కనే ఉన్న పొలంలోకి తోలుకెళ్లాడు. తండ్రి మందలింపుతో మనస్తాపానికి గురైన బాలక్రిష్ణ పొలంలో ఉన్న చింతచెట్టుకు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం మేకలు మాత్రమే వచ్చాయి. మేకలను కట్టేసే గుంజలలో ఒకదాని తాడు లేకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు పొలంవద్దకు వెళ్లిచూడగా బాలక్రిష్ణ చెట్టుకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అదేరాత్రి సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతుడి తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బి.నాగన్న తెలిపారు.

గడ్డదోరిగూడెంలో వృద్ధుడు..


గురువయ్య మృతదేహం

మాడుగులపల్లి(నల్లగొండ) : పురుగుల మందు తాగి ఓ వృద్ధుడు మృతిచెందాడు. ఈ సంఘటన గురువారం మడల కేంద్రంలోని గడ్డదోరిగూడెంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాడుగులపల్లి గ్రామపంచాయతీ ఆవాస గ్రామం గడ్డదోరిగూడేనికి చెందిన కోడూరి గురువయ్య(64) గురువారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం బావివద్దకు వెళ్లాడు. అక్కడ పురుగులమందును సేవించాడు. దీనిని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో 108వాహనంలో నల్లగొండ జిల్లా కేంద్రాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కాగా ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి కుమారుడు చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌గౌడ్ తెలిపారు.

పాముకాటుతో విద్యార్థిని మృతి


నవ్య మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

అడ్డగూడూరు(తుంగతుర్తి) : పాముకాటుతో ఓ విద్యార్థిని మృతిచెందింది. ఈ సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరుకు చెందిన జోగు మల్లయ్య, సైదమ్మల కూమార్తె జోగు నవ్య(15) గురువారం ఉదయం ఇంట్లో పనులు చేస్తుండగా పాము కాటువేసింది. దీంతో నవ్య అక్కడికక్కడే కుప్పకూలడంతో తల్లిదండ్రులు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించినట్లు తెలిపారు. అక్కడి నుంచి తిరుమలగిరిలోని ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడకూడా పరిస్థితి విషమించిదని చెప్పడంతో భువనగిరిలోని ఏరియాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నవ్య తిరుమలగిరి మండలంలోని ఆదర్శ పాఠశాలలో 10 తరగతి చదువుతుంది. మృతి చెందిన విషయం తెలవడంతో తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు మృతదేహన్ని సందర్శించి కన్నీరు పెట్టుకున్నారు.

వీడిన హత్యకేసు మిస్టరీ ?

- జిల్లేడుచెల్క గ్రామశివారులో లభ్యమైన శవం నాగరాజుదిగా గుర్తింపు
- ప్రియుడికి డబ్బులిచ్చి హత్యచేయించిన భార్య
- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు


నాగరాజు మృతదేహం(ఫైల్)

చౌటుప్పల్(మునుగోడు) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ మధిర గ్రామమైన జిల్లేడుచెల్క పరిధిలో గత నెల 31న సాయంత్రం లభించిన యువకుడి మృతదేహానికి సంబంధించిన కేసు మిస్టరీ గురువారం వీడింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన కమ్మరి నాగరాజు (32) హత్య జరిగిన తీరు, కారణాలు సభ్యసమాజానికి తలవంపులు తెచ్చేదిగా ఉంది. సొంత భార్యనే ఈ తతంగాన్ని నడిపించింది.ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తను కాటికి పంపింది. హత్య ఘటనలో పాల్గొన్న యువకుడు గురువారం గొంతుకొసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నాగరాజుకు భార్య జ్యోతితోపాటు మూడేళ్ల కుమార్తె ఉన్నారు. కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లోని కాటేదాన్ ప్రాంతంలో కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన కార్తీక్ అనే యువకుడితో జ్యోతికి వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో తమకు అడ్డుగా వస్తున్నాడని భావించిన జ్యోతి తన భర్తను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయానికి వచ్చింది. అందులో భాగంగా తన ప్రియుడైన కార్తీక్‌కు కొంత డబ్బు ఇచ్చి తన భర్తను అంతమొందించాలని చెప్పింది. దీంతో కార్తీక్ తన మిత్రులైన దీపక్, యాసీన్, నరేష్‌లను సంప్రదించాడు. హత్యకు అనువైన రూపకల్పన తయారు చేశారు. దావత్ పేరుతో గత డిసెంబర్ 31న అంతా ఒక దగ్గర కలిశారు. అదును చూసి నాగరాజు గొంతు నులిమారు. దీంతో అతను ఊపిరాడక అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే శవాన్ని కారులో వేసుకొని 65వ నంబరు జాతీయ రహదారి వైపు వచ్చారు. అనువైన స్థలం కోసం వెదకసాగారు. చివరకు జిల్లేడుచెల్క వచ్చారు. అక్కడ నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లి శవాన్ని కంపచెట్లల్లో పడేసి ఏమీ తెలియనట్టు వెళ్లిపోయారు.

ఘటనలో పాల్గొన్న యువకుడి ఆత్మహత్యాయత్నం

ఈ హత్య ఘటనలో పాల్గొన్న వ్యక్తుల్లోని నరేష్ అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఘటనకు సంబంధించి పోలీసులు నాగరాజు భార్యతోపాటు, తన మిత్రులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో నరేష్ తీవ్రంగా భయపడ్డాడు. తనను సైతం అరెస్టు చేస్తారేమోనని ఆందోళనకు గురై అల్వాల్ ప్రాంతంలో గొంతు కోసుకున్నాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంకా పోలీసులు వెల్లడించలేదు. శుక్రవారం వెల్లడించనున్నట్లు తెలిసింది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

- కుటుంబ సభ్యులను ఓదార్చిన కోమటిరెడ్డి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నల్లగొండ రూరల్ : విద్యుదాఘాతంతో ఓ రైతు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం నల్లగొండ మండలం అనంతారంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకా రం.. గ్రామానికి చెందిన దుబ్బాక సతీష్(20) ఏఎమ్మార్పీ మైనర్ కాలువలో మోటారు ద్వారా వ్యవసాయ పొలానికి నీరందిస్తున్నాడు. నీరందకపోవడంతో కాల్వలో ఉన్న మోటారును సరిచేస్తుండగా విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలిసిన సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బాధిత రైతు కుటుంబాన్ని ఓదార్చారు. రైతు కుటుంబానికి అండగా ఉంటామని, సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

చౌటపల్లిలో యువకుడు..


మృతుడు నరేష్

మఠంపల్లి(హుజూర్‌నగర్) : విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని చౌటపల్లిలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పుట్టపాకుల సోమయ్య ఏకైక కుమారుడు నరేష్ (29) శుక్రవారం ఉదయాన్నే వరిపొలం నాట్లు వేసే పని ఉండడంతో పొలానికి నీరుపెట్టేందుకు వెళ్లాడు. గురువారం సాయంత్రం పొలం వద్ద వ్యవసాయ విద్యుత్ మోటార్ మరమ్మతులకు గురికావడంతో మోటార్‌ను పరిశీలిస్తున్నాడు. ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఎనిమిది నెలల క్రితమే వివాహమైంది. ఒక్కగానొక్క కొడుకు విద్యుదాఘాతంతో మృతిచెందడంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

రోడ్డుప్రమాదంలో యువకుడి దుర్మరణం

మునగాల : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన జాతీయ రహదారిపై మండలంలోని ఎస్ఎంపేట శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. చివ్వెంల మండల కేంద్రానికి చెందిన మేరిగ సందీప్(18) ద్విచక్ర వాహనంపై చిలుకూరు మండలం ఆచెర్లగూడెం గ్రామంలో జరిగిన ఓ వేడుకలో పాల్గొన్నాడు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో జాతీయ రహదారిపై ఎస్ఎంపేట శివారులో వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సందీప్ ఎడమచేయి తెగిపడి పది అడుగుల దూరంలో పడింది. మృతుడి దగ్గర లభించిన సెల్ ఆధారంగా అతడి కుటుంబసభ్యులకు స్థానికులు సమాచారం ఇచ్చారు. మృతుడికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు మునగాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ ప్రమాదానికి కారణం ఓ ట్రాక్టర్‌గా స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

కేతేపల్లి(నకిరేకల్) : గుర్తుతెలియని కారు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈసంఘటన కేతేపల్లిలో 65 నంబరు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కేతేపల్లికి చెందిన జటంగి ఎర్రసౌడయ్య(60) స్థానిక ఎస్సీ కాలనీ సమీపంలో గల జంక్షన్ వద్ద జాతీయ రహదారిని దాటుతున్నాడు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని ఇన్నోవా కారు ఢీకొట్టింది. ఈప్రమాదంలో సౌడయ్య రోడ్డుపై దూరంగా ఎగిరి పడడంతో తలకు, కాళ్లకు బలమైన గాయాలు తగిలాయి. సౌడయ్యను సూర్యాపేటలోని ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి అదేరోజు రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతేపల్లి ఎస్ఐ రజనీకర్ తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

నల్లగొండ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.2°/15.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జంగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గ ంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



కేజీవీల్స్ వాడకం.. జాగ్రత్తలు

చింతలపాలెం(హుజూర్‌నగర్):

ట్రాక్టర్ డ్రైవర్లు పొలం తొందరగా దున్నాలనే ఆత్రుతతో ఇష్టమొచ్చినట్లు దున్నుతుంటారు. ఈ క్రమంలో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. పొలంలో నీరు ఎక్కువగా ఉన్నప్పుడు ట్రాక్టర్ సులువుగా అటూ.. ఇటూ తిరగగలుగుతుంది. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువ. సరైన నైపుణ్యం లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణం కావచ్చు. కేజీవీల్స్‌కు సమాన బరువును ట్రాక్టర్ ముందు బంపర్‌పై ఉంచితే చాలా వరకు ప్రమాదాలను నివారించవచ్చని సూచిస్తున్నారు.. చింతలపాలెం వ్యవసాయాధికారి ఎస్కే. జావెద్. కేజీవీల్స్ ఉపయోగాలు, వాటి వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే..



కేజీవీల్స్‌తో మడిని సిద్ధంచేస్తున్న డ్రైవర్

ప్రమాదాలకు కారణాలు..

- పొలాలన్నీ ఒకేవిధంగా సమాంతరంగా ఉండవు. నీటితో నిండిన భూమి ఎలాంటిదో డ్రైవర్ గుర్తించకపోవడం.
- పొలంలో దున్నిన కొద్దీ అక్కడక్కడా గుంతలు ఏర్పడతాయి. వాటిని గుర్తించకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయి.
- గట్టి ప్రదేశానికి వెళ్లడానికి డ్రైవర్లు యాక్సిలేటర్‌ను ఎక్కువగా ఇస్తుంటారు. బరువంతా కేజీవీల్స్‌పై పడడంతో ముందు టైర్లు బరువు లేకపోవడంతో ట్రాక్టర్ బోల్తా పడే ప్రమాదం ఉంది.
- పొలం చివరి మూలల్లో ఎక్కువసార్లు కేజీ వీల్స్ నడుస్తాయి. దీంతో అక్కడ లోతుగా తయారవుతుంది. వేగంగా వెళ్లే క్రమంలో ట్రాక్టర్ దిగబడి బోల్తా పడే అవకాశం కూడా ఎక్కువగా ఉంది.
- డ్రైవర్లకు నైపుణ్యం లేకపోవడం, ఓవర్ స్పీడ్‌తో పొలం దున్నడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. స్పీడ్‌గా దున్నే క్రమంలో లోతు పెరిగిన కొద్దీ ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువగా ఆస్కారం ఉందని వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. మామూలుగా 20–25 సెంటీమీటర్ల లోతు కంటే ఎక్కువ లోతు వెళ్తే ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయని వారు పేర్కొంటున్నారు.



ఎస్కే. జావేద్, ఏఓ, చింతలపాలెం



డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- కేజీవీల్స్ బిగించేటప్పుడు తప్పనిసరిగా వెనుక టైర్లు సమానస్థాయిలో ట్రాక్టర్ బంపర్ ముందు వెయిట్ (బరువు) బిళ్లలు వేసుకోవడం ఉత్తమం.
- బరువు ఎక్కువైతే మైలేజ్ తక్కువ వస్తుందనే ఉద్దేశంతో బరువులు పెట్టడం లేదు. ఇది సరికాదు.
- ట్రాక్టర్ కండీషన్‌ను పొలంలోకి దిగక ముందే పరిశీలించాలి. ఒకే వేగంతో ట్రాక్టర్ నడపాలి. యజమానుల మెప్పుకోసం వేగం పెంచొద్దు. మూల ములుపుల వద్ద వేగం తగ్గించాలి.
- కేజీవీల్స్‌తో దున్నేటప్పుడు ట్రాక్టర్‌కు కల్టివేటర్ అమర్చుకోవాలి. ఇది ఉంటే బోల్తా పడే అవకాశాలు తక్కువ.
- కేజీవీల్స్‌తో పని ముగియగానే వాటిని విప్పి ఒక పక్కన పెట్టుకోవాలి.

తీగజాతి కూరగాయల పంటల్లో సస్యరక్షణ చర్యలు

పక్షికన్ను తెగులు : తీగజాతి కూరగాయలైన బీర, సొర, కాకర, పొట్ల పంటలకు చలికాలంలో పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఎక్కువగా ఉంది. కావున రైతులు ముందస్తుగానే దీనిని గమనించుకుని తగిన నివారణ చర్యలు చేపట్టాలి.

ఈ తెగులు ఆశించడం వల్ల ఆకులపై, కాయలపై గుండ్రని చిన్న మచ్చలు ఏర్పడి, ఆకులు ఎండి రాలిపోతాయి ఈ తెగులు నివారణకు, తెగులును గమనించిన వెంటనే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి చొప్పున రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి. ఈ విధంగా చేస్తే చలికాలంలో తీగజాతి కూరగాయల పంటలను కాపాడుకోవచ్చు.



చికెన్ (సుగుణ) స్కిన్ రూ. 167 స్కిన్‌లెస్ రూ. 192

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు





సూర్యాపేట : పట్టణంలోని విద్యానగర్ కాలనీలో రామలింగేశ్వర థియేటర్ సమీపంలో విద్యుత్ స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది. విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

ఫొటో పంపినవారు
- ఎండీ. మునీర్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99128 59928

పర్యవేక్షణ కరువు?

- పక్కదారి పడుతున్న సబ్సిడీ గొర్రెలు
- ఆర్థిక అవసరాల కోసం అమ్ముకుంటున్న లబ్ధిదారులు

పెన్‌పహాడ్ :

అధికారుల పర్యవేక్షణ లోపంతో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు నీరుగారుతున్నాయి. సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకాన్ని ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. పెన్‌పహాడ్ మండలంలో ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెలను అమ్ముకుంటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేరకుండా పోతోంది.



సబ్సిడీపై పంపిణీ చేసిన గొర్రెలు

పథకం లక్ష్యం..

యాదవ, కురుమ కులస్తులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా పెన్‌పహాడ్ మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో మొదటి విడతగా 730 మందిని, రెండో విడతగా 730మంది లబ్ధిదారులను అధికారులు గుర్తించారు. ఒక్కో యూనిట్ (20 గొర్రెలు–ఒక పొట్టేలు) అందించాలని నిర్ణయించారు. ఇందుకు గాను యూనిట్‌కు రూ.లక్ష ఆరు వేల ఆర్థిక సాయాన్ని కేటాయించారు. ఇందులో సబ్సిడీ రూ.93,750లు పోను లబ్ధిదారుడి వాటాధనం కింద రూ.31,250లు డీడీ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. పథకం మొదటి ప్రాధాన్యతగా పెన్‌పహాడ్, లింగాల, ధర్మాపురం, అనంతారం, పొట్లపహాడ్ గ్రామాల్లో 155 మంది లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు.

గొర్రెలను విక్రయిస్తే కేసులు



ప్రభుత్వం గొల్లకుర్మలకు పంపిణీ చేసిన గొర్రెలను జాగ్రత్తగా కాపాడుకోవాలి. గొర్రెలను ఇతరులకు విక్రయించడం నేరం. అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టి సబ్సిడీని రికవరీ చేస్తాం.

- యర్రంశెట్టి కిరణ్‌కుమార్, పశువైద్యాధికారి

సబ్సిడీ గొర్రెలు అమ్మకానికి..

దళారులు లబ్ధిదారులను కలిసి గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరకవేరకుండా పోతోంది. గొర్రెలను విక్రయించకుండా పకడ్బందీగా వ్యవహరించాలని పలువురు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మార్గదర్శకాలు పాటించేది ఎవరు

లబ్ధిదారుడు గొర్రెలు అమ్మితే సంబంధిత సంఘం సభ్యులు పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారం అందించాలి. లేనిపక్షంలో అధికారులు క్షేత్ర పరిశీలన జరిపినప్పుడు గొర్రెలు అమ్మినట్లు రుజువైతే సంఘం సభ్యులందరినీ బాధ్యులను చేస్తూ సంఘం గుర్తింపును రద్దు చేస్తారు. గొర్రెలు విక్రయించిన వారితో పాటు కొనుగోలు చేసిన వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. భవిష్యత్‌లో ప్రభుత్వ పథకాలను పొందకుండా అనర్హులుగా ప్రకటిస్తారు. విక్రయించిన వారి నుంచి సబ్సిడీ సొమ్మును రికవరీ చేస్తారు.

న్యూస్ బాక్స్

త్రీఆర్స్ అమలుతీరు పరిశీలన

సూర్యాపేటటౌన్ : జిల్లాలో సీసీఈ, త్రీఆర్స్ అమలుతీరును రాష్ట్ర బృందం సభ్యులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు సూర్యానారాయణ, కళారాణి, ప్రధానోపాధ్యాయుడు ఉన్నారు.

'పేట'ను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలి

తాళ్లగడ్డ : సూర్యాపేటను పరిశుభ్రమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్ది దేశంలోనే మొదటిస్థానంలో నిలపాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక అన్నారు. గురువారం పట్టణంలోని 2వ వార్డులో స్వచ్ఛసర్వేక్షణ్–2018 కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఉద్దేశించి ఆమె మాట్లాడారు.కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరిపావని, కమిషనర్ ఎన్.శంకర్, గండూరి ప్రకాశ్, బూర బాలసైదులు, శ్రీను, సాలయ్య, వెంకట్ తదితరులున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

సూర్యాపేటరూరల్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని సూర్యాపేట ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్, డైరీని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎంపీడీఓ నాగిరెడ్డి, సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు, ప్రధానకార్యదర్శి జితేందర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు వి.కృపాకర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సి.హెచ్ రామలింగారెడ్డి, చంద్రశేఖర్, నాయకులు సృజన్‌కుమార్, జానకిరాములు, శంఖర్, లింగమూర్తి, కాల్‌రాం తదితరులున్నారు.

10 మందికి ట్యూబెక్టమీ ఆపరేషన్లు

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి స్వాతి ఆధ్వర్యంలో గురువారం 10 మంది మహిళలకు ట్యూబెక్టమీ ఆపరేషన్లు నిర్వహించారు. గతంలో మండల వాసులకు ఆపరేషన్లు సూర్యాపేటలో నిర్వహించేవారు. ప్రస్తుతం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

భానుపురి : లూయిస్ బ్రెయిలీ వికలాంగులకు ఆరాధ్య దైవమని తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు షేక్ నయీమ్ అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిస్ వికలాంగుల కోసం ప్రత్యేక లిపిని కనుగొన్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొంగల మధు, యాదగిరి, నాగరాజు, సాగర్‌నాయక్, శంకర్, శేఖర్, నాగరాజు, జి.రాము పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దివ్యాంగులు

ప్రెస్‌క్లబ్‌లో..

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం అంధుల లిపి సృష్టికర్త బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజేష్, నాయకులు సతీష్, రాములు, సైదులు, శ్రీనివాస్, నాగయ్య, బాబు, తదితరులున్నారు.

పర్మనెంట్ రేషన్‌కార్డులు ఇవ్వాలి

భానుపురి : అర్హులైన లబ్ధిదారులకు పర్మినెంట్ రేషన్ కార్డులను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు నాగరాజు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటినా ఇప్పటి వరకు పర్మినెంట్ కార్డులు ఇవ్వకపోవడం సరికాదన్నారు.

అన్నిదానాల్లో అన్నదానం మిన్న



పూజ చేస్తున్న కమిటీ సభ్యులు

భానుపురి : అన్ని దానాలకన్నా అన్నదానం ఎంతో మిన్న అని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు పయిడిమర్రి కేశవులు, నరేంద్రుని విద్యాసాగర్‌రావు అన్నారు. స్థానిక శభరినగర్‌లోని దేవాలయంలో 54 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి గురువారం ముగింపు పలికారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నదాన చైర్మన్ శంకర్‌లాల్, మండల పూజ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సూర్యనారాయణ, రంగయ్య, సంపత్, రాంబాబు, సోమేష్, పరమేష్, దేవిదత్తు, రాంమూర్తి, మధుసూదన్, వెంకటేశ్వరావు, శ్యాంప్రసాద్, ప్రవీణ్, సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

లోకల్ వాయిస్

రోడ్ల మరమ్మతులు చేయాలి



సూర్యాపేట : పట్టణంలోని 2వ వార్డులో రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.ఆ రోడ్ల గుండా ప్రయాణం చేసే పరిస్థితి లేదు. మోకాళ్లలోతు గుంతలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యతీసుకుని రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలి.

-ఎండీ మునీర్

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

యాదాద్రిలో ఘనంగా నిత్యపూజలు



స్వామిఅమ్మవార్లకు హారతి ఇస్తున్న అర్చకుడు

యాదగిరికొండ(ఆలేరు): యాదాద్రి శ్రీలక్ష్మీనారసింహస్వామి దేవస్థానంలో గురువారం నిత్యపూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. అధ్యయనోత్సవాల సందర్భంగా ఆరు రోజులుగా నిలిపివేసిన నిత్యకల్యాణాలను తిరిగి పునఃప్రారంభించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను అలంకరించి బాలబోగం, ఆరాధన, సహస్రనామార్చన, నిత్య కల్యాణం, సుదర్శన హోమం వంటి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానాచార్యులు రాఘవాచార్యులు, ఆలయ ప్రధానార్చకుడు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, కాండూరి శ్రీనివాసాచార్యులు, అధికారులు రఘు, వెంకటేశ్వర్లు, సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో అవకతవకలను సహించం

- ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి సక్రునాయక్
- అర్వపల్లిలోని ఎస్సీ బాలికల గురుకులం ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ
- వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని వెల్లడి



విచారణ చేపడుతున్న పర్యవేక్షణాధికారి సక్రునాయక్

అర్వపల్లి(తుంగతుర్తి):

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గురుకుల విద్యాలయాల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా సహించేది లేదని ఎస్సీ గురుకుల విద్యాలయాల సంస్థ ఉమ్మడి జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి సక్రునాయక్ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా అర్వపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణిపై వచ్చిన ఆరోపణలపై గురువారం ఆయన పాఠశాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది, వర్కర్లతో మాట్లాడి విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ నివేదికను రాష్ట్ర అధికారులకు పంపనున్నట్లు చెప్పారు. వారంరోజుల్లో ప్రిన్సిపాల్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానికంగా మెనూచార్ట్ తయారు చేసి భోజనాలు పెట్టాలని సూచించారు. ఎంపీపీ దావుల మనీషా పాఠశాలలో జరగుతున్న అవకతవకలను ఆర్‌సీఓ, డీసీఓల దృష్టికి తీసుకెళ్లారు. మోనూ పాటించేలా చూడాలని, సిబ్బందిపై ప్రిన్సిపాల్ శమంతకమణి కక్షసాధింపు చర్యలకు స్వస్తి పలికేలా చూడాలని కోరారు. అన్ని విషయాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆర్‌సీఓ చెప్పారు. కార్యక్రమంలో డీసీఓ అరుణకుమారి, దావుల వీరప్రసాద్, సీఆర్‌ఓ రవి, ప్రత్యేక అధికారి శమంతకమణి పాల్గొన్నారు. పాఠశాలలో అవకతవకలకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి భిక్షం, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నేత మట్టిపల్లి వెంకట్, విద్యార్థి సంఘాల నాయకులు వీరేష్, సతీష్‌రెడ్డి ఆర్‌సీఓకు వినతిపత్రాలు అందజేశారు.

గిన్నిస్ రికార్డ్ డ్యాన్స్ పోటీల్లో పాల్గొన్న కోదాడ విద్యార్థినులు

కోదాడఅర్బన్: తిరుపతికి చెందిన హిడెన్ ఐడల్ సంస్థ రైతుల శ్రమ, ధైన్యంపై ఇరు రాష్ట్రాల్లోని నృత్యకళాకారులతో గత నెల 31వ తేదీన తిరుపతిలోని జీవకోన విశ్వం పాఠశాలలో నృత్యప్రదర్శన నిర్వహించారు. భారతదేశంలోని ఎనిమిది రాష్ట్రాలతో పాటు మలేషియా, దుబాయ్, ఆస్ట్రేలియా, ఇంగ్లడ్, శ్రీలంక దేశాలలో ఈ ప్రదర్శనను ఏక కాలంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనను గిన్నిస్‌బుక్ నిర్వాహకులు తిలకించి గిన్నిస్ బుక్ రికార్డ్‌గా నమోదు చేశారు. ఈ ప్రదర్శనలో కోదాడ పట్టణానికి చెందిన రిషి డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు పుల్లెపు హంతూషినిదుర్గ, పెన్నిధినాయుడు, ప్రణవి, నవ్య, శార్వాణి, సుష్మ, దీప్తిలు పాల్గొన్నారు. విద్యార్థులకు టీటీడీ ప్రాజెక్టుల ప్రత్యేక అధికారి ముక్తేశ్వరరావు, ఎస్వీ యూనివర్సిటీ వీసీ దామోదరం సర్టిఫికెట్లు అందజేశారు.



సర్టిఫికెట్లతో విద్యార్థినులు

బుద్ధవనాన్ని సందర్శించిన బౌద్ధులు



మహాస్థూపం వద్ద బౌద్ధుల బృందం

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బెంగళూరు మహాబోధి సొసైటీ బౌద్ధుల బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా శ్రీపర్వతారామంలోని మహాస్థూపం, జాతక కథల పార్కు, స్థూపాపార్కు, బుద్ధ జననం, నిర్యాణం తదితర విగ్రహాలను సందర్శించారు. అనంతరం లాంచీలో నాగార్జునకొండకు వెళ్లారు. మ్యూజియంలో గల బుద్ధధాతువు వద్ద ప్రార్థనలు చేశారు. అక్కడ గల చైత్యాలు, సింహళవిహారం తదితర ప్రాంతాలను సందర్శించారు. వీరిలో స్విట్జర్‌లాండ్‌కు చెందిన గ్యాబిస్కోయిజర్, రూఢిముల్లర్, మెక్తయిల్డ్‌జెకర్, మోనికతద్దె, అలెక్స్‌జౌఫ్‌ధర్‌మార్, కర్ట్‌హార్‌క్యాంప్ వీరితో పాటు హైదరాబాద్‌కు చెందిన మహాబోధివిహార్ బౌద్ధులు ఆనంద్‌బంతే, బుద్ధపాల, బోధిపాల, సత్యపాల తదితరులు ఉన్నారు. వీరి వెంట మార్కెటింగ్ మేనేజర్ టి.ప్రవీణ్‌కుమార్, ఏఈఈ ఆంజనేయులు, డిజైన్ ఇన్‌చార్జ్ శ్యాంసుందర్, గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్

చింతపల్లి(దేవరకొండ): తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం చింతపల్లిలోని అలూకా జైహింద్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ప్రతి విద్యార్థి కడుపు నింపేందుకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ జటావత్ హరినాయక్, హన్మంతరావు, మండలి నర్సింహా రెడ్డి, గోనరెడ్డి, ప్రిన్సిపాల్ జానపాటి కృష్ణయ్య, కోఆప్షన్ సభ్యుడు రియాజ్ పాషా, అంగిరేకుల నాగభూషణం, ముచ్చర్ల యాదగిరి, వెంకటయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎడమ కాల్వ నీటి సరఫరా పరిశీలన



కాల్వను పరిశీలిస్తున్న కృష్ణాబోర్డు మేనేజ్‌మెంట్ సభ్యులు

నేరేడుచర్ల(హుజూర్‌నగర్) : నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో నీటి సరఫరాను గురువారం కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ సభ్యులు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల కమిటీ సభ్యులు పరిశీలించారు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి మేజర్ తూము, జాన్‌పహాడ్ మేజర్ కాల్వను సందర్శించారు. ఎడమ కాల్వ ప్రారంభం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీరు సరఫరా చేసే తెలంగాణ పరిధి వరకు సుమారు 180 కిలోమీటర్ల కాల్వను ప్రతి 20–30 కిలోమీటర్ల పరిధిలో అక్వాస్పీక్ డాప్లర్ కరెంట్ ప్రొఫైలర్ (ఏడీసీపీ) సాధనంతో నీటి సరఫరాను కొలిచారు. ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ రాష్ట్రం గుండా అందించే నీటి సరఫరాలో ఎంత నష్టం వాటిల్లుతుందో అనే విషయంపై పరిశీలిస్తున్నట్లు బృందం కమిటీ సభ్యులు అనందకుమార్, రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, శ్రీనివాస్, పరమేష్‌లు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణా యాజమాన్య బోర్డుకు నీటి సరఫరాలో వచ్చే నష్టాల నివేదికలు ఇచ్చాయని, తదనుగుణంగా తాము పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ఇరు రాష్ట్రాల నివేదికలతో పోల్చిచూస్తామని చెప్పారు. ఈ పరిశీలన ద్వారా రెండు రాష్ట్రాల నీటి సరఫరాకు శాశ్వత నీటి సమస్య పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ బృందం వెంట ఎడమ కాల్వ మానిటరింగ్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ కేవీవీ నాగేశ్వరరావు, ఏఈ రఘు, జేఈ భిక్షం, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మయ్య, రాము తదితరులు ఉన్నారు.

లక్ష్యం వైపు అడుగులు వేయాలి

- డీఈఓ వెంకటనర్సమ్మ
- నేరేడుచర్లలో విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

నేరేడుచర్ల (హుజూర్‌నగర్): పదో తరగతి విద్యార్థులు లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటనర్సమ్మ అన్నారు. గురువారం ఆమె నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పదో తరగతి విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థుల అల్పాహారానికి దాతలు సహాయసహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అల్పాహారానికి దాతలు కొణతం సత్యనారాయణరెడ్డి రూ.25వేలు, పోరెడ్డి శ్రీరామరెడ్డి రూ.15వేలు, అలక సైదిరెడ్డి రూ.10వేలు, రాచకొండ శ్రీనివాస్‌రావు, రూ.7,500, ఉపేందర్ రూ.5వేలను డీఈఓ ద్వారా నేరేడుచర్ల, సోమారం, దిర్శించర్ల, దాసారం, చింతకుంట్ల హెచ్‌ఎంలకు అందజేశారు. నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల్లోని తల్లిదండ్రులు లేని పదో తరగతి విద్యార్థులకు రూ. 200ల చొప్పున దాత దొండపాటి అప్పిరెడ్డి అందించగా డీఈఓ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పోరెడ్డి శ్రీరామరెడ్డి, బట్టు మధు, కోశాధికారి కందిబండ శ్రీనివాస్, చార్టర్ ప్రెసిడెంట్ కె. సీతరాంరెడ్డి, సభ్యులు క్రాంతికుమార్, గుండ సత్యనారాయణ, వై. సత్యనారాయణరెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎంలు విజయలక్ష్మి, ఎల్. శ్రీనివాస్, వెంకటరెడ్డి, గోపి, ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.


అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఈఓ


టీపీటీఎఫ్ డైరీని ఆవిష్కరిస్తున్న డీఈఓ

టీపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్ : టీపీటీఎఫ్ 2018 డైరీని జిల్లా విద్యాశాఖాధికారి బి.వెంకటనర్సమ్మ గురువారం పట్టణంలోని డీఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుప్పాల రవికుమార్, చెవుల భిక్షం, జె.చంద్రమౌళి, రామనర్సయ్య, ముత్తయ్య, వెంకట్‌రెడ్డి, జాన్‌సుందర్, బి.శ్రీనివాస్, హన్మంతరావు, సుభాని, వీరన్న, యాకయ్య, శ్రీనివాస్,కిరణ్, రమేష్, జి.జానయ్య, నర్సయ్య ఉన్నారు.

సామర్థ్యాలకు అనుగుణంగా బోధించాలి

సూర్యాపేటటౌన్ : ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధించాలని డీఈఓ వెంకటనర్సమ్మ అన్నారు. గురువారం పట్టణంలో జిల్లా విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలోని 60 మంది ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ – కరికులమ్ అడాప్షన్‌పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ గోనె రవి, నాగయ్య, వెంకట్‌రెడ్డి, అప్పారావు పాల్గొన్నారు.

పారదర్శకంగా పరీక్షల నిర్వహణ

మార్చి 2018లో జరిగే పదో తరగతి పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటనర్సమ్మ తెలిపారు. గురువారం ఆమె నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 13,800 మంది విద్యార్థులు ఎస్‌ఎస్‌సీ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. 63 పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశామని తెలిపారు. పెంచికల్‌దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలురకు మూత్రశాలలు లేవని డీఈఓ దృష్టికి తీసుకురాగా ఎన్‌ఆర్‌జీఎస్ పథకం ద్వారా మూత్రశాలలు కట్టే విధంగా చర్య తీసుకోవాలని ఎంఈఓ వెంకన్న నాయక్‌ను ఆదేశించారు.

బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శిగా కృష్ణప్రసాద్


కృష్ణప్రసాద్

మునగాల (కోదాడ): బ్రాహ్మణ సంఘం (నియోగి) జిల్లా కార్యదర్శిగా మునగాల మండల కేంద్రానికి చెందిన భద్రంరాజు కృష్ణప్రసాద్ నియమితులయ్యారు. గురువారం కోదాడలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాంప్రసాద్ సమక్షంలో తనను జిల్లా కార్యదర్శిగా ప్రకటించినట్లు కృష్ణప్రసాద్ తెలిపారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలి


మాట్లాడుతున్న బోయినపల్లి రాము

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : రాష్ట్రంలో 2014 నుంచి నేటి వరకు వున్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిన్‌పల్లి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ. 17వందల కోట్లు బకాయి ఉందన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల ఫీజులు చాలా ఎక్కువ ఉన్నాయని వాటిని తగ్గించాలని అన్ని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తే ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఆ కమిటీ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ ప్రతియేటా పదిశాతం ఫీజులు ప్రైవేట్ పాఠశాలలు పెంచుకోవచ్చని నివేదిక పంపిందన్నారు. తిరుపతిరావు కమిటీ వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.కిరణ్, వి.లింగన్న, జిల్లా ఉపాధ్యక్షుడు చందర్‌రావు, సహాయ కార్యదర్శి కె.శ్రీను, నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రాజా

సూర్యాపేటటౌన్ : గ్రామపంచాయతీ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో కాకుండా ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిరెడ్డి రాజా అన్నారు. గురువారం స్థానికంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరోక్ష పద్ధతిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7వ తేదీన సూర్యాపేట పట్టణంలోని జీవివి ఫంక్షన్ హాల్‌లో టీడీపీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే ఈ నెల 18వ తేదీ ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా పల్లె పల్లెకు టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు పెద్దిరెడ్డి రాజా తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు దారోజు జానకిరాములు, రాధాకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, మునీర్‌ఖాన్, సత్యనారాయణ, ఉపేందర్‌రావు, జితేందర్, కుంచం అంజయ్య, దరావత్ వెంకన్న, రామాచారి, శంకర్ చౌదరి, జానిమియా తదితరులున్నారు.

త్రీఆర్స్ అమలు తీరు పరిశీలన

మునగాల : మండల కేంద్రంలో గల కస్తూర్బా బాలికల విద్యానిలయం, బరాఖత్‌గూడెం హరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం త్రీఆర్స్ అమలు తీరుపై విద్యాశాఖ రాష్ట్రస్థాయి మానిటరింగ్ బృందం సభ్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కనీస సామర్థ్యాలైన చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియలు, ఆంగ్ల భాషా నైపుణ్యాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మానిటరింగ్ బృందం సభ్యులు మల్లికార్జున శర్మ, పెనుగొండ శ్రీనివాసరావు, ఎంఈఓ వసుకుల రామారావు, కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి ప్రకృతాంబ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది

తుంగతుర్తి : రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతోందని కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లాల అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 4వేల మంది రైతుల ఆత్మహత్యలకు టీఆర్‌ఎస్ ప్రభుత్వం కారణమైందని ఆయన ఆరోపించారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతన్నల కుటుంబాలను ప్రభుత్వం ఇంతవరకు పరామర్శించలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో మంజూరై ఇందిరమ్మ ఇళ్ల నిర్మించుకున్న లబ్ధిదారులకు నేటికి బిల్లులు చెల్లించకపోవడం దారుణమన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి టీఆర్‌ఎస్ ప్రజలను మోసం చేసిందన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ప్రజల్లోకి వెళ్లి 2019 ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ బిల్లులు చెల్లించి, అదనంగా మరో గది నిర్మాణానికి రూ.1లక్ష ఇస్తామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.40లక్షల ఉద్యోగాలను భర్తీచేస్తామన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు, ఎల్‌డీఎంఆర్‌సీ రాష్ట్ర ఇన్‌చార్జ్ ప్రసాద్, రాష్ట్ర కో–కన్వీనర్ కలవ్న, రాష్ట్ర నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి, ఎల్‌డీఎంఆర్‌సీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చకిలం రాజేశ్వర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెవిటి వెంకన్నయాదవ్, గుడిపాటి నర్సయ్య, వడ్డెపల్లి రవి తదితరులున్నారు.


తుంగతుర్తిలో మాట్లాడుతున్న బూడిద భిక్షమయ్యగౌడ్

ధోబీఘాట్లు నిర్మించాలి


సర్వే నిర్వహిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : పట్టణంలోని రజకులకు ధోబీఘాట్ల నిర్మించి ఇవ్వాలని టీ మాస్ జిల్లా చైర్మన్ వసంత సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాసమస్యలపై సర్వేలో భాగంగా గురువారం పట్టణంలోని గణేష్‌నగర్‌లో సర్వే నిర్వహించారు. సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఖాలేద్, కోట గోపి, నాయకులు సట్టు నాగయ్య, పెంటయ్య, అశోక్, కాలని వాసులు వీరమ్మ, మల్లిక, ఉప్పమ్మ, దనమ్మ తదితరులున్నారు.

వందశాతం ఫలితాలు సాధించాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజీవ్‌సాగర్ కోరారు. గురువారం తిరుమలగిరి, వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు స్వచ్ఛందంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించడానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, ప్రముఖ కవి రెహమాన్‌అలీ, జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కోదారి శ్రీనివాస్, జిల్లా కన్వీనర్లు ఉపేందర్‌రావు, యూత్ కన్వీనర్ రంజిత్ గౌడ్, గఫార్‌ఖాన్, సతీష్‌రెడ్డి, మహేష్ తదితరులున్నారు.

అమరుల త్యాగాలను మరువలేం

హుజూర్‌నగర్ : నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడుతూ తుది శ్వాస విడిచేంత వరకు కమ్యూనిస్టు జెండా కిందనే కొనసాగిన అమరుల త్యాగాలను ఏనాటికీ మరువలేమని సీపీఐ జిల్లా కార్యదర్శి గన్నాచంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు జనిగ ముత్తయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి చంద్రశేఖర్ మాట్లాడారు. ఆయన వెంట పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, ఇందిరాల వెంకటరామ్, వెంకటరెడ్డి తదితరులున్నారు.

రైతు వ్యతిరేక పాలన నడుస్తోంది


మాట్లాడుతున్న శ్రీనివాస్‌యాదవ్

కోదాడ : రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన నడుస్తోందని, అన్నదాతల ఆగ్రహంతో వచ్చే ఎన్నికల్లో అది కుప్పకూలుతుందని కాంగ్రెస్‌పార్టీ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్ల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని కోటేశ్వరరావు, కత్రం నాగేంధర్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, ముస్తాఫా , సైదులు, శ్రీనివాస్, క్రిష్ణయ్య తదితరులున్నారు.

ఉర్సు షురూ



- మొదటి రోజు గంధం ఊరేగింపు
- ముతవల్లీలకు గంధాన్ని అందజేసిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, కంచర్ల తదితరులు

నల్లగొండ : గంధాన్ని మోసుకొస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు

నల్లగొండ కల్చరల్:

నల్లగొండలోని లతీఫుల్లాషాఖాద్రీ ఉర్సు షురూ అయింది. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు గురువారం స్థానిక లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్ద గంధం ఊరేగింపును ఆహ్వానించిన నల్లగొండ ఎమ్మెల్యే కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు, ఆర్డీఓ వెంకటాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టీఆర్ ఎస్ నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మెట్ల వద్ద గంధాన్ని అందుకుని లతీఫ్‌సాహెబ్ ముతవలీలకు గంధాన్ని అందజేశారు. క్లాక్‌టవర్ సెంటర్ లో గల మదీనా మసీదులో పట్టణ ప్రముఖులు గంధం ఊరేగింపును ప్రారంభించారు. ఊరేగింపు క్లాక్‌టవర్, వన్‌టౌన్, పాతబస్తీ రోడ్డు నుండి లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్దకు చేరుకుంది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గుమ్మల మోహన్‌రెడ్డి, మెరుగు గోపి, పిల్లి రామరాజు, జమాల్‌ఖాద్రీ, ఇంతియాజ్ అలీ, సమి, జియావుద్దీన్, హన్ను, సైదిరెడ్డి, బషారతుల్లాఖాద్రీ, అఫాన్‌అలీ, జమాల్‌ఖాద్రీ, లతీఫ్, ఇబ్రహీం, అల్లి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.





గంధాన్ని మోసుకొస్తున్న టీఆర్ఎస్ నాయకులు కంచర్ల, చాడ, ముస్లింల విన్యాసం



అలంకరణ వస్తువులను చూస్తూ..




ఆటబొమ్మలను చూస్తున్న పిల్లలు



పాదరక్షలు కొనుగోలు చేస్తున్న స్థానికులు



తినుబండారాలను కొనుగోలు చేస్తున్న మహిళలు



నకిరేకల్ : నిర్మాణంలో నిమ్మ మార్కెట్, (ఇన్‌సెట్‌లో) పూర్తికావొస్తున్న దుకాణ సముదాయ పనులు

ఇక.. ని

త్వరలో రైతులకు అందుబాటులోకి నకిరేకల్ నిమ్మ మార్కెట్

- రెండు నెలల్లో పూర్తికానున్న మార్కెట్ భవన నిర్మాణ పనులు
- సాకారంకానున్న రైతుల చిరకాల కల
- తప్పనున్న దళారుల బెడద

నకిరేకల్:

ప్రభుత్వం నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరు చేసింది. 2016 అక్టోబర్ 24న మార్కెట్ నిర్మాణ పనులకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం విధితమే. నకిరేకల్ శివారులోని చీమలగడ్డలో హైదరాబాద్ – విజయవాడ, నకిరేకల్– రేణికుంట జాతీయ రహదారులకు సమీపంలో మార్కెట్ నిర్మిస్తున్నారు. పనులు శరవేగంగా సాగుతున్నాయి. రెండు నెలల్లోగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ప్రహరీ నిర్మాణం పూర్తి కాగా గోదాంకు సంబంధించి పిల్లర్లు, షాపుల పనులు స్లాబ్ లెవెల్ వరకు వచ్చాయి. 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం రెండు పెద్ద గోదాములను నిర్మిస్తున్నారు. వీటితో రైతు విశ్రాంతి గృహం, 22 దుకాణాల పనులు కూ ప్రగతి దశలో ఉన్నాయి.

పనులపై ప్రత్యేక దృష్టి

నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల హైదరాబాద్‌లో మార్కె శాఖ మంత్రి హరీశ్‌రావు కూడా ఉన్నతాధికారులతో నిర్వహించారు. గతేడాది నిమ్మ ధరలు పూర్తిగా ప రైతులు తీవ్రంగా నష్టపోయినందున మార్కెట్ ప్రా అయితే ధరల పరిస్థితి ఎలా ఉంటుందని సీఎం ఆ తీశారు. ఏది ఏమైనా ఇక్కడికి వచ్చే నిమ్మ రైతులక విషయంలో అన్యాయం జరగకుండా శాశ్వతంగా ధర కల్పించే విధంగా అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిమ్మరస

ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తాం..



నకిరేకల్‌లో రూ.2.50కోట్లతో నిర్మిస్తున్న నిమ్మ మార్కెట్ నిర్మాణ పనులు ఈనెలాఖరుకు పూర్తి కానున్నాయి. శంకుస్థాపన చేసిన ఐదు మాసాల్లోనే పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నాం. ఈ మార్కెట్ ప్రారంభమైతే నిమ్మ రైతులకు కొంత మేర ఊరట లభించనుంది. మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపడుతున్నాం.

- వెంకన్న, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్

ఇచ్చిన హామీని నెరవేర్చా

ఎన్నికల హామీల్లో భాగంగా
నిమ్మ రైతులకు ఇచ్చిన హామీ
నకిరేకల్‌లోని చీమలగడ్డలో
వచ్చేనెలలో అందుబాటులోకి
ఇక నిమ్మరైతుల ఆశలు ఫలిం
నిమ్మ రైతుల కష్టాలను ఏనా

ఆధ్యాత్మికం

ముగ్గురు రాజుల పండుగకు

- నేటినుంచి కేతేపల్లి జపమాల చర్చిలో క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు
- మూడు రోజులపాటు జరగనున్న వేడుకలు

కేతేపల్లి(నకిరేకల్):

ముగ్గురు రాజుల పండగ(క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు) నిర్వహణకు కేతేపల్లి జపమాలమాత చర్చి ముస్తాబైంది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పండగ సందర్భంగా రంగురంగుల విద్యుద్దీపాలు, పూలమాలలు, కాగితాలతో చర్చిని అందంగా అలంకరించారు. చర్చి ఆవరణలో మేరిమాత గుహ, ఫౌంటేన్, పశువుల పాకలను అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపే సంఘటనను తెలిపేదే క్రీస్తుసాక్షాత్కారం. క్రీస్తు సాక్షాత్కారానికి ప్రతీకగా 1956లో రాష్ట్రంలోనే మొదటగా కేతేపల్లిలో క్రీస్తు సాక్షాత్కార చర్చిని నిర్మించారు. నాటినుంచి ప్రతిఏటా జనవరి 5,6,7తేదీలలో కేతేపల్లి చర్చిలో ముగ్గురు రాజుల పండుగను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ.

- ఈ నెల 5న సాయంత్రం ఉత్సవాల ప్రారంభం, ముగ్గురు రాజుల నాటిక ప్రదర్శన, క్రీస్తుజన్మ వృత్తాంతాన్ని తెలిపే ప్రసంగాలు, ప్రత్యేక పూజలు కార్యక్రమా
- 6వ తేదీన గురువులు, పూజలు, క్రీస్తుకు కొ ర్పణ, జెం ప్రదర్శన.
- 7న శాంతి దీపారాధన మాలు నిర్ స్తారు. ఉత జిల్లాతో ప పొరుగు జి వివిధ చర్చి మతకన్యల సంఖ్యలో



నిమ్మ రైతుల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్లుగా కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూసిన నిమ్మ మార్కెట్ త్వరలో రైతులకు అందుబాటులోకి రానుంది. నిలకడ లేని ధరల నడుమ కొట్టుమిట్టాడిన రైతన్న ఇక.. నిమ్మలం కానుండు. దళారుల బెడద నుంచి ఉపశమనం లభించనుంది. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో నిర్మితమవుతున్న మార్కెట్ రాష్ట్రంలోనే ఏకైక నిమ్మ మార్కెట్‌గా పేరొందనుంది.

...మ్మలం!

తొక్కల ఉత్పత్తులకు ఉన్న అవకాశాల గుర్తించి అలాంటి పరిశ్రమలను స్థానికంగా ఏర్పాటు చేసి నిమ్మ రైతులకు ఎల్లప్పుడు మంచి ధరలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి సీఎం సూచించినట్లు సమాచారం.

నిలకడ లేని ధరలు

నిమ్మధరలు నిలకడ లేకపోవడం, ఎప్పుడు పెరుగుతుందో.. తగ్గుతుందో.. తెలియని పరిస్థితి. బస్తా 150లోపు మించి ధర పలకడం లేదు. రైతులకు ధర గిట్టుబాటు గాక నష్టాల కడలిలో మగ్గుతున్నారు. కొందరు రైతులు నిమ్మకాయలను కాల్వల్లో పారబోస్తున్నారు. మరికొందరు రైతులు చెట్లమీద కాయలు తెంపకుండా వదిలేస్తున్నారు. కావున నిమ్మ మార్కెట్ పూర్తయితేనే తమ బాధలు తీరనున్నాయని రైతులు పేర్కొంటున్నారు.



...చనున్నాయి. గత పాలకులు ...ప పట్టించుకోలేదు.

- వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్

నిమ్మ రైతులకు ఉపయోగం

నిమ్మకు రాష్ట్రంలోనే ఎక్కడ మార్కెట్ వసతి లేదు. ఎగుమతులన్నీ ప్రైవేటు వ్యక్తులే నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ ఆజమాయిషీ ఏమీ ఉండదు. బయట ధరలు ఇక్కడి రైతులకు తెలియనివ్వరు. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఏ రోజు ధర ఆరోజే నిర్ణయిస్తారు. కోట్ల రూపాయల వ్యాపారం అంతా తెల్లకాగితాలపైనే జరుగుతుంది. నిమ్మ వ్యాపారంలో నూటికి 14శాతం రైతుల నుంచి కమీషన్ తీసుకుంటున్నారు. ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో కొందరు దళారీలు రైతుల నుంచి సరుకులు కొనుగోళ్లు చేసి డబ్బులు చెల్లించకుండా ఉడాయించిన సంఘటనలు కూడా ఉన్నాయి. గతంలో నకిరేకల్ ప్రాంత రైతులు రూ.70లక్షలు కూడా నష్టపోయి పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా పెట్టారు.

మార్కెట్‌తోనే కష్టాలు దూరం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40వేల ఎకరాల్లో నిమ్మ తోటలు సాగవుతున్నాయి. ఏటా రూ.300 కోట్లపైగా వ్యాపారం జరుగుతుంది. ఏటా 2.50 లక్షల టన్నులకు పైగా నిమ్మ దిగుబడులు వస్తున్నాయి. నిమ్మ తోటలు గణనీయంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో మార్కెట్ లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నిండా మునుగుతున్నారు. నకిరేకల్ నిమ్మ మార్కెట్ పూర్తయితే రైతుల కష్టాలు ఇక దూరం కానున్నాయి.

ఫ్యామిలీ.. సర్కస్!

- పొట్టకూటికి ఊరూరా తిరిగి విన్యాసాలు చేస్తున్న కుటుంబం
- దాతలు ఇచ్చే డబ్బులే వారి జీవనాధారం
- కళాకారులను ఆదుకోవాలని వినతి



మూడు బిందెలు మోస్తూ సైకిల్ తొక్కుతూ..

బతుకు చిత్రం

నడిగూడెం(కోదాడ):

వీధినాటకాలు అంతరించిపోతుండడంతో సర్కస్‌నే జీవనాధారంగా ఎంచుకుంది ఆ కుటుంబం. నాడు తమ తాతాముత్తాలు నేర్పిన పలు విన్యాసాలను ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతోంది. ఒకచోట కాదు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాల్లో ఈ సర్కస్ విన్యాసాలను ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతోంది.

పొట్టతిప్పలకు..

అనంతపురం జిల్లా కదిరి మండలం ఎదురుదొడ్డి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సిందె కుల్లాయప్పది. తమ వంశస్తులు నేర్పిన సర్కస్‌లో పలు రకాల విన్యాసాలను నేర్చుకుని ఊరూరా తిరుగుతూ, కుటుంబ సభ్యులు ప్రదర్శనలు ఇస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఈ విన్యాసాలను తిలకించిన ప్రజలు ఇచ్చే కాస్తోకూస్తో ఆర్థికసాయంతో ఆ కుటుంబం పూట గడుస్తుంది.

విన్యాసాలు ఇవే..

నీటితో ఉన్న మూడు బిందెలతో సైకిల్ నడపడం, ముగ్గురిని సైకిల్ ఎక్కించుకుని తొక్కడం, అగ్ని సర్కస్, 100 కిలోల బండను ఎదురొమ్ముపై పగలగొట్టడం, 5 బైక్‌లతో జంపింగ్ చేయించడం, ఎడ్ల బండిని మీదనుంచి పోనివ్వడం, ముఖ్యంగా 30 నిమిషాల పాటు భూమిలో జీవ సమాధి తదితర విన్యాసాలు చేస్తున్నారు.



ఎడ్లబండితో చేస్తున్న విన్యాసం



మహిళ పైనుంచి బైక్‌ను పోనిస్తూ..

30 ఏళ్లుగా చేస్తున్నాం



నా చిన్నతనాన మా తాతలు తోలుబొమ్మలాటలు, బుర్రకథలు, హరికథలు చెప్పేవారు. వారి తరం తర్వాత వాటికి ఆదరణ కరువవడంతో సర్కస్ నేర్చుకుని 30ఏళ్లుగా ప్రదర్శనలు ఇస్తూ జీవనం కొనసాగిస్తున్నాం.

- సిందె కుల్లాయప్ప

కళాకారులను ఆదుకోవాలి



ప్రస్తుతం సర్కస్‌లు కూడా అంతరించిపోతున్నాయి. పొట్ట నింపుకోవడానికి ప్రమాదకరమైన విన్యాసాలు ప్రదర్శిస్తున్నాం. మా లాంటి కళాకారులను ప్రభుత్వాలు ఆదుకోవాలి. సర్కస్‌ను భావితరాల వారికీ నేర్పుతాం.

- సాయికృష్ణ

విన్యాసాలు అలవాటయ్యాయి



చిన్ననాటి నుంచి విన్యాసాలు చేయడం అలవాటైంది. ముఖ్యంగా 30 నిమిషాల పాటు భూమిలో జీవసమాధిగా ఉండడం చాలా శ్రమతో కూడినది. ఇవన్నీ పొట్ట తిప్పల కోసం చేసుకుంటున్నాం.

-గంగోత్రి

...ముస్తాబు

...లు నిర్వహిస్తారు. ...జిల్లా బిషప్ సందేశం, మత..., మతకన్యల ప్రత్యేక ...సాయంత్రం ...వ్యోత్తుల సమ...డా

...ప్రదర్శన, ...కార్యక్ర...వహి...త్సవాల్లో ...పాటు ...జిల్లాల్లోని ...ల ఫాదర్లు, ...లు, అధిక...హాజరవుతారు.



చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీస్తు జననపాక



అందంగా అలంకరించిన చర్చి లోపలిభాగం



విద్యుత్ వెలుగుల్లో కేతేపల్లి జపమాల చర్చి

శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

మృతి చెందిన 14మంది పిల్లల వివరాలు...శిశుగృహలో చేరేనాటికి వారి బరువు

పేరు	శ్రీజ
పుట్టిన తేది	24.07.2017
శిశుగృహలో చేర్పించింది	16.08.2017
శిశుగృహలో చేరేనాటికి బరువు	2.9 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	24.08.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	2.580 కేజీలు
వ్యత్యాసం	0.32 గ్రాములు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	26.08.2017
డిశ్చార్జి చేసే నాటికి బరువు	2.700 కేజీలు
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	1.09.2017
బరువు	2.550 కేజీలు
వ్యత్యాసం	0.15 గ్రాములు
డిశ్చార్జి చేసింది	4.09.2017
అప్పటికి బరువు	2.900 కేజీలు
నీలోఫర్‌లో చేర్పించింది	15.10.2017
మరణించింది	21.10.2017

పేరు	మైత్రి
పుట్టిన తేది	18.08.2017
శిశుగృహలో చేర్పించింది	21.08.2017
బరువు	2.3 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	24.08.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	1.965 కేజీలు
వ్యత్యాసం	0.335 గ్రాములు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	26.08.2017
డిశ్చార్జి చేసే నాటికి బరువు	2.200 కేజీలు
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	11.09.2017 అదే రోజు డిశ్చార్జి.

ఈ పాప ఆరోగ్య విషయంలో ముగ్గురు వైద్యులను మార్చారు. సెప్టెంబర్ 11న ఒకరు, 17 న రెండో వైద్యుడు, అక్టోబర్ 3న మూడో వైద్యుడి వద్దకు వెళ్లారు. మూడో వైద్యుడి సలహా మేరకు అక్టోబర్ 3న నీలోఫర్‌కు తరలించారు. చివరకు అక్టోబర్ 15న మరణించింది.

పేరు	పృథ్విక
పుట్టిన తేది	09.07.2017
శిశుగృహలో చేర్పించింది	11.07.2017
శిశుగృహలో చేరేనాటికి బరువు	1.9 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	09.09.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	1.720 కేజీలు
వ్యత్యాసం	0.18 గ్రాములు
నీలోఫర్‌కు తరలించింది	9.09.2017
మరణించింది	10.09.2017

పేరు	శ్రేష్ట
పుట్టిన తేది	29.07.2017
శిశుగృహలో చేర్పించింది	29.07.2017
బరువు	2.7 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	09.10.2017
నీలోఫర్‌కు తరలించింది	10.10.2017
మరణించింది	17.10.2017

పేరు	ఊహా
పుట్టిన తేది	05.10.2017
శిశుగృహలో చేర్పించింది	7.10.2017
బరువు	2.7 కేజీలు
ఆసుపత్రిలో చేర్పించింది	12.10.2017, అవుట్ పేషెంట్‌గా చేర్పించారు.
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	13.10.2017 అవుట్ పేషెంట్‌గానే
నీలోఫర్‌కు తరలించింది	14.10.2017
మరణించింది	14.10.2017

పేరు	కుమారి
పుట్టిన తేది	11.08.2017
శిశుగృహలో చేర్పించింది	11.08.2017
బరువు	2.4 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	25.08.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	2.40 కేజీలు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	28.08.2017
డిశ్చార్జి చేసే నాటికి బరువు	2.145 కేజీలు
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	05.09.2017
బరువు	1.910 కేజీలు
వ్యత్యాసం	0.235 కేజీలు
డిశ్చార్జి చేసేనాటికి బరువు	2.135 కేజీలు (బరువు 225 గ్రాములు పెరిగింది)

ఆ తర్వాత మళ్లీ సెప్టెంబర్ 8 నుంచి 18 వరకు నీలోఫర్‌లో వైద్యం అందించి డిశ్చార్జి చేశారు. కాని ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తిరిగి 28న మరోసారి ఆస్పత్రికి తరలించారు. అప్పటికి బరువు 1.965 కేజీలకు పడిపోయింది. వైద్య చికిత్సల అనంతరం మళ్లీ బరువు 0.135 గ్రాములు పెరిగింది. కానీ చిన్నారికి సోకిన జబ్బులు తిరగబడటంతో అక్టోబర్ 11న నీలోఫర్‌కు తీసుకెళ్లారు. నవంబర్ 4న మరణించింది.

పేరు	కారుణ్య
పుట్టిన తేది	21.08.2017
శిశుగృహలో చేర్పించింది	29.08.2017
బరువు	2.14 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	10.09.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	2.140 కేజీలు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	14.09.2017
డిశ్చార్జి చేసే నాటికి బరువు	2.395 కేజీలు
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	10.10.2017
నీలోఫర్‌కు తరలించింది	10.10.2017
మరణించింది	31.10.2017

పేరు	సిరి
పుట్టిన తేది	05.09.2017
శిశుగృహలో చేర్పించింది	12.09.2017
బరువు	2.5 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	24.09.2017
నీలోఫర్‌కు తరలించింది	24.09.2017

24 నుంచి 28 వరకు నీలోఫర్‌లోనే వైద్యం అందించి డిశ్చార్జి చేశారు. 29న నల్లగొండ ఆస్పత్రిలో వైద్యం చేశారు. కానీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మళ్లీ 29న నీలోఫర్‌కు తరలించారు. అక్కడే అక్టోబర్ 4 వరకు వైద్య చికిత్సలు చేసి ఆ తర్వాత డిశ్చార్జి చేశారు. అక్టోబర్ 14న చివరిసారిగా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేశారు. అదేరోజున చనిపోయింది.

మృత్యు 'గృహ'

శిశుగృహ చిన్నారుల బరువుపై అధికారుల మాయమాటలు



చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు(ఫైల్)

- పౌష్టికాహార లోపంతో బరువు కోల్పోయిన చిన్నారులు
- టెట్రాపాలు వికటించడంతో మరింత క్షీణించిన ఆరోగ్యం
- ఆస్పత్రుల్లో ప్రాణాలతో పోరాడి మృత్యు ఒడికి చేరిన చిన్నారులు

అనాథ శిశువులను అక్కున చేర్చుకునే శిశుగృహ.. ఇప్పుడు పాపాల పుట్టగా మారింది. ఇక్కడ చేరినప్పుడు పిల్లలు బాగానే బరువు ఉన్నప్పటికీ..అధికారుల అనాలోచిత నిర్ణయాలు, పౌష్టికాహార లోపంతో మృత్యుకుహరంలో చిక్కుకుంటున్నారు. ఇన్నిరోజులు శిశుగృహ నిర్వాహకులు పిల్లలు తక్కువ బరువుతోనే చేరుతున్నారని, ఆ తర్వాత అనారోగ్యం బారిన పడుతున్నారని చెప్పుకొచ్చారు. తాము మెరుగైన వైద్యం అందించినా కోలుకోలేక చనిపోతున్నారన్న ప్రచారం చేశారు. కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉంది. ఇప్పటివరకు చనిపోయిన 14 మంది పిల్లలు శిశుగృహలో చేలినప్పుడు మంచి బరువు ఉన్నట్లు నిర్వాహకులు రికార్డుల్లో నమోదు చేసిన వివరాలే స్పష్టం చేస్తున్నాయి.

- నల్లగొండ

నవంబర్ 30న స్నేహలత, డిసెంబర్ 28న, సోనాక్షి, డిసెంబర్ 30న లతిక అనే చిన్నారులు మృతిచెందారు.

పేరు	అలేఖ్య
పుట్టిన తేది	28.09.2017
శిశుగృహలో చేర్పించింది	త'05.10.2017
బరువు	3.1 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	13.10.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	2.155 కేజీ
వ్యత్యాసం	0.945 గ్రాములు
నీలోఫర్‌కు తరలించింది	14.10.2017
మరణించింది	05.11.2017

పేరు	తమన్నా
పుట్టిన తేది	20.08.2017
శిశుగృహలో చేర్పించింది	11.09.2017
బరువు	2.0 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	23.09.2017
డిశ్చార్జి చేసింది	23.09.2017
మళ్లీ ఆస్పత్రిలో చేర్పించింది	19.10.2017

నల్లగొండ వైద్యుల సూచన మేరకు అక్టోబర్ 21 న నీలోఫర్‌కు తరలించారు. అక్కడే 24వ తేదీ వరకు వైద్యం అందించారు. అదే రోజున మృతిచెందింది.

పేరు	శ్రీలేఖ
పుట్టిన తేది	18.08.2017
శిశుగృహలో చేర్పించింది	21.08.2017
బరువు	2.3 కేజీలు
ఆస్పత్రిలో చేర్పించింది	01.09.2017
ఆస్పత్రిలో చేరేనాటికి బరువు	1.955 కేజీలు
వ్యత్యాసం	0.345 గ్రాములు
ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసింది	3.09.2017
డిశ్చార్జి చేసేనాటికి బరువు	2.075 కేజీలు (795 గ్రాముల బరువు పెరిగింది)

కానీ ఆరోగ్యం నిలకడగా లేకపోవడంతో సెప్టెంబర్ 6న ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచన మేరకు 8న నీలోఫర్‌కు తరలించారు. 16న మరణించింది.


శిశుగృహలో మౌలిక వసతులు కల్పించాలి

శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ విజయేంద్ర



శిశుగృహలో వసతులను అడిగి తెలుసుకుంటున్న డైరెక్టర్

నల్లగొండ : శిశుగృహలో మౌలిక వసతులు కల్పించాలని శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ విజయేంద్ర అన్నారు. గురువారం పట్టణంలోని శిశుగృహను సందర్శించి శిశువుల ఆరోగ్యంపై నర్సులను, ఆయాలను అడిగి తెలుసుకున్నారు. వసతులపై వాకబు చేశారు. ఒక్కొక్క శిశువును శిశుగృహలో చేర్పించి ఎన్ని రోజులయ్యింది.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. పిల్లలకు వచ్చే వ్యాధుల గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే వారి తల్లిదండ్రుల ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని సూచించారు. శిశుగృహకు శిశువులను తీసుకునే వారు కనీసం ఒక నెల తల్లి పాలు ఇచ్చిన తరువాత మాత్రమే తీసుకోవాలని ఆమె సూచించారు. తల్లిపాల ద్వారా పిల్లలలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ శిశుగృహలో కల్పించిన వసతులు, తీసుకున్న చర్యల గురించి డైరెక్టర్‌కు వివరించారు. శిశుగృహలో ప్రతిరోజు డాక్టర్లు విధిగా శిశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం డైరెక్టర్ విజయేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి సౌకర్యాలను, రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రకాశం బజార్‌లో గల వన్‌స్టాప్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమశాఖ కోఆర్డినేటర్ మాలే శరణ్యారెడ్డి, శిశు సంక్షేమశాఖ ఆర్‌జేడీ లలితాకుమారి, డీడీ ఆశ్రిత, ఐసీడీఎస్ పీడీ పుష్పలత, పిల్లల వైద్యులు శ్రీకాంత్, నల్లగొండ సీడీపీఓ కృష్ణవేణి తదితరులున్నారు.





అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్ల మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

మన సూర్యాపేట

సాక్షి సూర్యాపేట

శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



హలో : నవ్వ
ఎంసీఏ : కిశోర్
ఒక్కక్షణం : తేజా మూవీమ్యాక్స్
2 కంట్రీస్ : అలంకార్
ప్రాజెక్టు–2 : తిరుమల(వీఆర్డీఆర్)

'ప్రభుత్వం గౌడ కులస్తులకు చేసిందేమీ లేదు'

ఆత్మకూర్.ఎస్ : రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు చేసిందేమీ లేదని జీఓలు ఇవ్వకముందే ప్రభుత్వాన్ని మెచ్చుకోవడం తగదని గౌడ సంఘం మండల అధ్యక్షుడు కాసాని హన్మంతు అన్నారు. చెట్ల పన్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం నేటికి జీఓ విడుదల చేయకుండా గౌడలను మోసం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, కిష్టయ్య, రఘుపతి, వీరస్వామి, లింగయ్య, మల్సూర్, అంజయ్య ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు పూలే అవార్డులు

భానుపురి(సూర్యాపేట) : సామాజిక, సాంస్కృతిక రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు సూర్యాపేట పట్టణానికి చెందిన వెన్న కవితకు రాష్ట్రస్థాయి పూలే అవార్డు లభించింది. బుధవారం వరంగల్ జిల్లా హన్మకొండ అంబేద్కర్ ఆడిటోరియంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్‌రావు ఆమెకు అవార్డును ప్రదానం చేశారు.



ప్రమీలను సన్మానిస్తున్న పూలే ప్రజాసంక్షేమ సంఘం నాయకులు



కుడకుడలో సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జాన్‌విల్సన్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పూలే అవార్డు

సూర్యాపేటరూరల్ : మండలంలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు చింత జాన్‌విల్సన్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పూలే అవార్డు లభించింది. బుధవారం వరంగల్ జిల్లా హన్మకొండ అంబేద్కర్ ఆడిటోరియంలో సావిత్రి బాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వరరావు, హన్మకొండ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌ల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాద్యాయలు అభినందించారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రమీల

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న తన్నీరు ప్రమీలను పూలే ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి బుధవారం హన్మకొండలో సన్మానించింది. ఈ సందర్భంగా గురువారం ప్రమీలను కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృంద ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో హెచ్ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు వర్దెల్లి పద్మలీల, కవిత, లింగారెడ్డి, వెంకన్న, నాగలక్ష్మి, నిర్మల, జ్యోతి, దయానంద్, తదితరులున్నారు.

Zone Guide

6నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

భానుపురి : సుధాబ్యాంకు 18వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 6వ తేదీనుంచి 8వ తేదీ వరకు 15వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు సుధా బ్యాంకు చైర్మన్ మీలా సత్యనారాయణ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఉత్సవాలకు మంత్రి జగదీశ్‌రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తదితరులు ఉన్నారు.

ఆర్‌వీఎస్‌పీ డివిజన్ కమిటీ ఎన్నిక

సూర్యాపేటటౌన్ : రాష్ట్రీయ విద్యార్థిసేనా పరిషత్ డివిజన్ కమిటీని గురువారం ఆర్‌కెఎల్‌కె డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడిగా సుంకరబోయిన శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా గోపికృష్ణ, ఉపాధ్యక్షుడిగా వాసును ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ బంటు సందీప్ వారికి నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నజీర్, నాగరాజు, సాగర్, కోటి, విజయ్‌కుమార్, నవీన్, రాము, సంతోష్, రాజేష్, తదితరులున్నారు.

ఘనంగా కృపాకర్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట : ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక అన్నారు. గురువారం టీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు గండూరి కృపాకర్ జన్మదినం సందర్భంగా 2వ వార్డులో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి కళ్లజోళ్లు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావని, కమిషనర్ ఎన్.శంకర్, గండూరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



యూనిఫాం అందజేస్తున్న గండూరి కృపాకర్

సూర్యాపేటరూరల్ : తన జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కాసరబాద రోడ్డులో గల అపూర్వ బధిరుల పాఠశాలలో 40 మంది విద్యార్థులకు రూ.40 వేల విలువైన స్కూల్ యూనిఫామ్స్ గండూరి కృపాకర్ ఉచితంగా అందేశాడు. ఈ కార్యక్రమంలో నగిరే సుదర్శన్, కుక్కడపు సాలయ్య, వెంకటేష్, మాదవరెడ్డి, మచ్చ శాంతి, రవిచరణ్, నరేందర్, జాన్‌పాల్, నర్సయ్య, ఇస్మాయిల్, కందుల శ్రీను తదితరులున్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామ శివారులోని ఆలేటి ఆటం వరల్డ్ అనాథాశ్రమంలో గురువారం సూర్యాపేట పట్టణ టీఆర్ఎస్ నాయకుడు గండూరి కృపాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆశ్రమంలో అన్నదానం, దుప్పట్ల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకురాలు వనజ శ్రీనివాస్ తదితరులున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి మంజూరైన జిల్లా పరిషత్ నిధులు రూ.5లక్షలతో బీసీ కాలనీలో సీసీ నిర్మాణ పనులను మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పబ్బుసైదులు గౌడ్, సత్యం, ఈదయ్య, శ్రీనివాస్, షేక్ దస్తగిరి ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు

ఆత్మకూర్(ఎస్) : మందకృష్ణను అరెస్ట్ చేసి జైల్లో నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కనుకుంట్ల వెంకన్నమాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తుమ్మల పెన్‌పహడ్ ఎక్స్‌రోడ్డు వద్ద ఏపూరు రహదారిపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి వర్గీకరణకు మద్దతివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముల్కలపల్లి రవిమాదిగ, మండల శాఖ అధ్యక్షుడు పల్లెల హుస్సేన్‌మాదిగ, వీరమళ్ల నవీన్, తిప్పర్తి గంగరాజు, కృష్ణ, పుల్లయ్య, వెంకన్న, శ్రీధర్, నాగయ్య, సురేందర్, సాయిరాం, రాములు, యల్లయ్య, లింగయ్య, ఇరుగు మహేష్, పల్లెల నాగయ్య పాల్గొన్నారు.



వంటావార్పు చేస్తున్న నాయకులు

మందకృష్ణను విడుదల చేయాలి

పెన్‌పహాడ్ : మందకృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు పుట్టల మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ విజయశేఖర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందిపాటి భాస్కర్, నకిరేకంటి భార్గవ్, పృథ్వి, బచ్చలకూరి గోపి, సుదర్శన్, రాము, పవన్ తదితరులున్నారు.

సర్వే విజయవంతం చేయండి

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : టీ మాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాసమస్యలపై నిర్వహిస్తున్న సర్వేల్లో ప్రజలు తమ సమస్యలను నాయకులు దృష్టికి తీసుకువచ్చి విజయవంతం చేయాలని టీ మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎల్గూరి జ్యోతి అన్నారు. గురువారం టీ మాస్ టౌన్ 1 కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కృష్ణా టాకిస్ ప్రాంతంలో సర్వే నిర్వహించారు. సర్వేలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి పుల్లయ్య, మర్రిపెల్లి మదారమ్మ, గుడిపుడి లక్ష్మి, చెన్నయ్య, నిర్మల ఉన్నారు.

చివ్వెంల : దళిత గిరిజనులకు ప్రభుత్వం వెంటనే మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వెల్పుల వెంకన్న కోరారు. గురువారం మండల పరిధిలోని వాల్యతండ, లక్ష్మణ్ నాయక తండాల్లో కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయన వెంట కమిటీ సభ్యులు బచ్చలకూరి రాంచరణ్, రాజేందర్ నాయక్, రవి నాయక్, భీక్యా తదితరులున్నారు.

పెన్‌పహాడ్ : ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు వీరబోయిన రవి, మండల కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగాల, దోసపహాడ్, అనాజిపురం గ్రామంలో టీమాస్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు బుచ్చిరాములు, సైదులు, ముత్తయ్య, రాములు, వెంకన్న, శివ తదితరులున్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

చివ్వెంల : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామశివారులో గ్రామ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. సూర్యాపేట తాళ్లగడ్డకు చెందిన సిరి డీజే సౌండ్స్ యూత్ ప్రథమ బహుమతి గెలుచుకోగా, వట్టిఖమ్మంపహాడ్ గ్రామయూత్ ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు. ప్రథమ బహుమతి రూ.7,116ను జెడ్పీటీసీ సభ్యురాలు రౌతు చొక్కమ్మ, ద్వితీయ బహుమతి రూ.5,116 కాంగ్రెస్ నాయకుడు చీమ వెంకన్న విరాళంగా అందజేశారు. మాజీ ఎంపీపీ రౌతు రౌతు నర్సింహారావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు రావిచెట్టు సత్యం, కాసుల ఉపేందర్, ఉప్పోజు బ్రహ్మాచారి, షేక్ ఇమామ్, గొగుల రాజ్‌కుమార్, షేక్ మల్సూర్, గొగుల సురేష్, ధరావత్ జాని తదితరులున్నారు.

ఇంటర్వ్యూ



పేరు : బి.శ్రీనివాసరాజు
అంశం : గర్భిణుల వైద్యం
హోదా : వైద్యాధికారి, చివ్వెల, పీహెచ్‌సీ



చివ్వెంల :

ప్రశ్న : చివ్వెంల పీహెచ్‌సీలో ఎంతమంది గర్భిణులు వైద్యసేవలు పొందుతున్నారు?

జవాబు : చివ్వెంల పీహెచ్‌సీ పరిధిలో 40 మంది వైద్యపరీక్షలు చేయించుకుంటున్నారు.

ప్రశ్న : గర్భిణులకు ఏయే పరీక్షలు నిర్వహిస్తున్నారు?

జవాబు : హెచ్‌బీ, హిమోగ్లోబీన్, బీపీ. షుగర్‌తో పాట రక్తపరీక్షలు నిర్వహిస్తాం.

ప్రశ్న : వీరికి టీకాలు ఎప్పుడు వేస్తారు?

జవాబు : గర్భిణులకు రెండు డోసుల టీటీ వ్యాక్సిన్లు వేస్తాం. మూడు, 5వ నెలలో వేస్తాం.

ప్రశ్న : కాన్పు ఎక్కడ జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు : ఆస్పత్రిలో జరిగేలా చూస్తున్నాం. ఇబ్బందికరమైన పరిస్థితుల్లో మాత్రమే జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేస్తాం.

ప్రశ్న : గర్భిణులకు ఇతర సేవలు అందిస్తున్నారా?

జవాబు : ఆరోగ్యనేస్తం పేరుతో కాల్ సెంటర్ ప్రారంభించారు. జిల్లాలోని గర్భిణులు పేరు నమోదు చేసుకోవడంతో పాటు వారికి అత్యవసర సేవలు అందించాడానికి ఆరోగ్య నేస్తం ఉపయోగ పడుతుంది.

ప్రశ్న : ప్రభుత్వ వైద్యసేవలపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా?

జవాబు : ప్రభుత్వ సేవలపై ప్రచారం నిర్వహిస్తున్నాం.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల




CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB\Rightarrow\frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$

⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

$\Rightarrow p=15-8=7$ ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y)
since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$$

$$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$$

$$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్,
బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్,
పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్

9. పరాశురుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి 3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ 3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758 3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
3) విలియమ్ హార్వే
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం
2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు
సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా
2) క్షయ బాక్టీరియా
3) అల్సర్ బాక్టీరియా
4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్‌సన్, మేయర్
2) ఫ్లోరి, చైన్ 3) హర్వే, ఫలాడే
4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
2) శరీర ధర్మ శాస్త్రం
3) అణుజీవ శాస్త్రం
4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
c) ఎల్లాప్రగడ సుబ్బారావు
d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
iii) పోలియో వ్యాక్సిన్
iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెమేమియా గ్రూ
2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్
b) వాట్సన్, క్రిక్
c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968
iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్
b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు
2) ఎముకలు 3) పాదముద్రలు
4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి
2) టి.ఎస్. వెంకట్రామన్
3) బీర్బల్ సహానీ
4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్
2) థియొడర్ ష్వాన్
3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా
2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
4) నెమటోడ


48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్
2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

కలెక్టర్ కె.సురేంద్రమోహన్

సూర్యాపేటరూరల్ :

మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ కె.సురేంద్రమోహన్ తెలిపారు. గురువారం మండలంలోని టేకుమట్ల గ్రామం ఊర చెరువు, పిల్లలమర్రి గ్రామంలోని శుభసముద్రం చెరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు ఆదాయం పెంచడంలో భాగంగా వృత్తినైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో విడుదల చేసిన చేపపిల్లల వల్ల మత్స్యకారుల ఆదాయం రెట్టింపయిందన్నారు. మత్స్యకారులకు అవసరమైన పరికరాలను అందించేందుకు జిల్లాకు రూ.4కోట్ల 55లక్షల నిధులు విడుదలయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆ నిధులతో చేపలు పట్టే మత్స్యకారులకు పడవలు, వలలు, అందించనున్నట్లు తెలిపారు. మత్స్యకార్మిక సొసైటీ సభ్యులకు గడ్డిపల్లిలోని కృషి విజ్ఞానకేంద్రం, కోదాడ మండలంలోని వాయిల సింగారం, ఖమ్మం జిల్లాలోని పాలేరు వద్ద ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. చేపలను పట్టేందుకు జాలర్లు చెరువులోని నీటిని విడుదల చేయవద్దని కలెక్టర్ సూచించారు. టేకుమట్ల గ్రామంలోని ఊర చెరువులో గత సంవత్సరం 96వేల చేప పిల్లలను ప్రభుత్వం వదలగా వాటి అమ్మకం ద్వారా సొసైటీ సభ్యులకు రూ.5లక్షల అదనపు ఆదాయం వచ్చిందన్నారు. పిల్లలమర్రి శుభసముద్రం చెరువులో ప్రభుత్వం గత సంవత్సరం లక్షా 60వేల చేపపిల్లలను, ఈ సంవత్సరం లక్ష 90వేల చేపపిల్లలను విడుదల చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య, టేకుమట్ల, పిల్లలమర్రి సర్పంచ్‌లు కోల సైదమ్మ, సోమగాని లింగస్వామిగౌడ్, మత్స్యకార్మిక సొసైటీ అధ్యక్షులు దుండిగల సైదులు, తూటిపెల్లి రమేష్, సంఘం జిల్లా నాయకులు ఈదుల యాదగిరి, సభ్యులు తూటిపెల్లి అనిల్, పిట్టల వెంకన్న, శంకర్, తదితరులున్నారు.



జిల్లా మత్స్య శాఖ అధికారికి సూచనలిస్తున్న కలెక్టర్,



మత్స్యకారులతో మాట్లాడుతున్న కలెక్టర్

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటిమట్టం	:590 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం	:539.40అడుగులు
ఇన్‌ఫ్లో	:2,444క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	:19,347క్యూసెక్కులు
ఎడమకాల్వకు	:7,258క్యూసెక్కులు
కుడికాల్వకు	:9,438క్యూసెక్కులు
రివర్స్‌పంపింగ్	:257క్యూసెక్కులు
ఏఎమ్మార్పీ కాల్వకు	:2,200క్యూసెక్కులు
జలవిద్యుత్	:నిల్ క్యూసెక్కులు
డైవర్శన్‌టన్నెల్	:10క్యూసెక్కులు
నీటి ఆవిరి	:184క్యూసెక్కులు

మూసీ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	: 645 అడగులు
ప్రస్తుత నీటిమట్టం	:641.82 అడుగులు
ఇన్‌ఫ్లో	: నిల్
ఔట్‌ఫ్లో	: నిల్
కుడి ప్రధాన క్వాలకు	: 305 క్యూసెక్‌లు
ఎడమ ప్రధాన కాల్వకు	:330 క్యూసెక్‌లు
పట్టణ ప్రజల తాగునీటి కోసం	:10క్యూసెక్‌లు

అడ్డా.. బతుకులు..!

పొట్ట చేతపట్టుకొని ఉన్న ఊళ్లో ఉపాధి దొరకక.. పట్నంబాట పట్టినవారు కొందరు. జిల్లా కేంద్రంలో తాపీ పని బాగా దొరుకుతుందని ఆశపడ్డవారు మరికొందరు. ఉదయం 7 గంటలకే అడ్డా మీదికొచ్చారు. ఎవరైనా పని చూపిస్తారేమోననే ఆతృతతో వారి కళ్లల్లో వచ్చిపోయే వాహనదారులవైపు ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఎవరైనా ద్విచక్రవాహనంపై అక్కడకు వస్తే చాలు వారివద్దకు పరుగు పరుగున చేరుకుని చుట్టూ గుమి కూడుతారు. పని ఏమైనా ఉందా సారూ.. అని ఆశగా అడుగుతారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అడ్డాలో పని కోసం వేచి చూస్తున్న కూలీల చిత్రాన్ని 'సాక్షి' కెమెరా బంధించింది.



అడ్డాపై వేచి చూస్తున్న కూలీలు





పని కోసం పట్టణానికి ఆటోలో వస్తున్న కూలీలు



పనికోసం ఎదురు చూస్తున్న కూలీలు

ఆదర్శప్రాయుడు.. ఈ యువకుడు

సొంత ఇల్లు లేకున్నా మరుగుదొడ్డి నిర్మాణం



చివ్వెంల (సూర్యాపేట) : ప్రభుత్వం నుంచి ఆర్థికంగా చేయూత లేకుండానే తనకున్న కొద్దిపాటి ఇంటి స్థలంలో రూ.30 వేల వ్యయంతో స్వచ్ఛంగా మరుగుదొడ్డి నిర్మించుకొని గ్రామస్తులందరికీ ఆదర్శంగా నిలిచాడు మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన యువకుడు దాసరి వినయ్. ఓ అద్దె ఇంట్లో ఉంటూ తనకున్న సొంత స్థలంలో మరుగుదొడ్డి నిర్మించుకున్నాడు. ప్రభుత్వం తనకు ఆర్థిక చేయూతనందించి ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నాడు.

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

అర్వపల్లి (తుంగతుర్తి) : అర్వపల్లిలోని ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయంలో అవకతవకలకు పాల్పడుతూ బాలికలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్ శమంతకమణిని వెంటనే సస్పెండ్ చేసి ఆమెపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వివిధ పార్టీలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా గురువారం స్థానిక గురుకుల పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీడి భిక్షం, ఎస్ఎఫ్ఐ రాష్ట్రనేత మట్టిపల్లి వెంకట్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ శమంతకమణి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, సిబ్బందిని వేధిస్తూ పాఠశాల బాలికలతో వంట చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పాఠశాలకు తనిఖీకి వచ్చిన సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయల సంస్థ మూడు జిల్లాల ప్రాంతీయ అధికారి సక్రునాయక్, జిల్లా అధికారి అరుణకుమారికి ఎంపీపీ దావుల మనీషా, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్, బీజేపీ మేధావుల విభాగం జిల్లా అధ్యక్షుడు పాక వీరేష్‌యాదవ్, టీఎస్ ఓయూ విద్యార్థి జేఏసీ నాయకుడు బుర్రి సురేష్‌రెడ్డిలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రంలో టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు లొడంగి లింగరాజు, ఎల్.రవీందర్‌నాయక్, బుర్ర జనార్దన్, కూర శంకర్, కేసాని రాహుల్, వేముల మధు, ఎ. యోగి, కీర్తి వెంకన్న, ఎస్. వెంకన్న, పేరెంట్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జోసఫ్, ఇ. శ్రీశైలం, కత్తుల వెంకన్న తదితరులున్నారు.



పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు



టీఎస్ ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో ..

కస్తూరిబా గాంధీ ప్రత్యేక అధికారిపై సస్పెన్షన్ వేటు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తిరుమలగిరి కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి షేక్ నజీమా, బయోసైన్స్ సీఆర్‌పీ ఇందిరను జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్ సస్పెన్షన్ చేసినట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య గురువారం తెలిపారు. పాఠశాలలో ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేయడం, నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదులు అందడంతో డిసెంబర్‌లో జిల్లా విద్యాధికారి వెంకటనర్సమ్మ విచారణ జరిపారని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభించడంతో ఎస్ఓ, సీఆర్‌టీలను సస్పెన్షన్ చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

ఉర్సు షురూ



- మొదటి రోజు గంధం ఊరేగింపు
- ముతవల్లీలకు గంధాన్ని అందజేసిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ, కంచర్ల తదితరులు

నల్లగొండ : గంధాన్ని మోసుకొస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు

నల్లగొండ కల్చరల్:

నల్లగొండలోని లతీపుల్లాషాఖాద్రీ ఉర్సు షురూ అయింది. ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు గురువారం స్థానిక లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్ద గంధం ఊరేగింపును ఆహ్వానించిన నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు, ఆర్డీఓ వెంకటాచారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, టీడీపీ నాయకులు మాదగోని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు మెట్ల వద్ద గంధాన్ని అందుకుని లతీఫ్‌సాహెబ్ ముతవలీలకు గంధాన్ని అందజేశారు. క్లాక్‌టవర్ సెంటర్‌లో గల మదీనా మసీదులో పట్టణ ప్రముఖులు గంధం ఊరేగింపును ప్రారంభించారు. ఊరేగింపు క్లాక్‌టవర్, వన్‌టౌన్, పాతబస్తీ రోడ్డు నుండి లతీఫ్‌సాహెబ్‌గుట్ట వద్దకు చేరుకుంది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గుమ్మల మోహన్‌రెడ్డి, మెరుగు గోపి, పిల్లి రామరాజు, జమాల్‌ఖాద్రీ, ఇంతియాజ్ అలీ, సమి, జియావుద్దీన్, హన్ను, సైదిరెడ్డి, బషారతుల్లాఖాద్రీ, అఫాన్‌అలీ, జమాల్‌ఖాద్రీ, లతీఫ్, ఇబ్రహీం, అల్లి సుభాష్, తదితరులు పాల్గొన్నారు.





గంధాన్ని మోసుకొస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు కంచర్ల, చాడ, ముస్లింల విన్యాసం



అలంకరణ వస్తువులను చూస్తూ..



ఆటబొమ్మలను చూస్తున్న పిల్లలు



పాదరక్షలు కొనుగోలు చేస్తున్న స్థానికులు



తినుబండారాలను కొనుగోలు చేస్తున్న మహిళలు



నకిరేకల్ : నిర్మాణంలో నిమ్మ మార్కెట్, (ఇన్‌సెట్‌లో) పూర్తికావొస్తున్న దుకాణ సముదాయ పనులు

నిమ్మ రైతుల కల నెరవేరనుంది. ఎన్నో ఏళ్లుగా కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూసిన నిమ్మ మార్కెట్ త్వరలో రైతులకు అందుబాటులోకి రానుంది. నిలకడ లేని ధరల నడుమ కొట్టుమిట్టాడిన రైతన్న ఇక.. నిమ్మలం కానుండు. దళారుల బెడద నుంచి ఉపశమనం లభించనుంది. నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో నిర్మితమవుతున్న మార్కెట్ రాష్ట్రంలోనే ఏకైక నిమ్మ మార్కెట్‌గా పేరొందనుంది.

ఇక.. నిమ్మలం!

త్వరలో రైతులకు అందుబాటులోకి నకిరేకల్ నిమ్మ మార్కెట్

- రెండు నెలల్లో పూర్తికానున్న మార్కెట్ భవన నిర్మాణ పనులు
- సాకారంకానున్న రైతుల చిరకాల కల
- తప్పనున్న దళారుల బెడద

నకిరేకల్:

ప్రభుత్వం నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ నిర్మాణానికి రూ.2.50 కోట్లు మంజూరు చేసింది. 2016 అక్టోబర్ 24న మార్కెట్ నిర్మాణ పనులకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి శంకుస్థాపన చేసిన విషయం విధితమే. నకిరేకల్ శివారులోని చీమలగడ్డలో హైదరాబాద్ – విజయవాడ, నకిరేకల్– రేణికుంట జాతీయ రహదారులకు సమీపంలో మార్కెట్ నిర్మిస్తున్నారు. పనులు శరవేగంగా సాగుతున్నాయి. రెండు నెలల్లోగా పనులు పూర్తి చేసే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ప్రహరీ నిర్మాణం పూర్తి కాగా గోదాంకు సంబంధించి పిల్లర్లు, షాపుల పనులు స్లాబ్ లెవెల్ వరకు వచ్చాయి. 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న రెండు పెద్ద గోదాములను నిర్మిస్తున్నారు. వీటితో పాటు రైతు విశ్రాంతి గృహం, 22 దుకాణాల పనులు కూడా ప్రగతి దశలో ఉన్నాయి.

పనులపై ప్రత్యేక దృష్టి

నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇటీవల హైదరాబాద్‌లో మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు కూడా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గతేడాది నిమ్మ ధరలు పూర్తిగా పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయినందున మార్కెట్ ప్రారంభం అయితే ధరల పరిస్థితి ఎలా ఉంటుందని సీఎం ఆరా తీశారు. ఏది ఏమైనా ఇక్కడికి వచ్చే నిమ్మ రైతులకు ధరల విషయంలో అన్యాయం జరగకుండా శాశ్వతంగా మంచి ధర కల్పించే విధంగా అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిమ్మరసం, తొక్కల ఉత్పత్తులకు ఉన్న అవకాశాల గుర్తించి అలాంటి పరిశ్రమలను స్థానికంగా ఏర్పాటు చేసి నిమ్మ రైతులకు ఎల్లప్పుడు మంచి ధరలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రికి సీఎం సూచించినట్లు సమాచారం.

నిలకడ లేని ధరలు

నిమ్మధరలు నిలకడ లేకపోవడం, ఎప్పుడు పెరుగుతుందో.. తగ్గుతుందో.. తెలియని పరిస్థితి. బస్తా 150లోపు మించి ధర పలకడం లేదు. రైతులకు ధర గిట్టుబాటు గాక నష్టాల కడలిలో మగ్గుతున్నారు. కొందరు రైతులు నిమ్మకాయలను కాల్వల్లో పారబోస్తున్నారు. మరికొందరు రైతులు చెట్లమీద కాయలు తెంపకుండా వదిలేస్తున్నారు. కావున నిమ్మ మార్కెట్ పూర్తయితేనే తమ బాధలు తీరనున్నాయని రైతులు పేర్కొంటున్నారు.

నిమ్మ రైతులకు ఉపయోగం

నిమ్మకు రాష్ట్రంలోనే ఎక్కడ మార్కెట్ వసతి లేదు. ఎగుమతులన్నీ ప్రైవేటు వ్యక్తులే నిర్వహిస్తుంటారు. ప్రభుత్వ ఆజమాయిషీ ఏమీ ఉండదు. బయట ధరలు ఇక్కడి రైతులకు తెలియనివ్వరు. వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ఏ రోజు ధర ఆరోజే నిర్ణయిస్తారు. కోట్ల రూపాయల వ్యాపారం అంతా తెల్లకాగితాలపైనే జరుగుతుంది. నిమ్మ వ్యాపారంలో నూటికి 14శాతం రైతుల నుంచి కమీషన్ తీసుకుంటున్నారు. ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో కొందరు దళారీలు రైతుల నుంచి సరుకులు కొనుగోళ్లు చేసి డబ్బులు చెల్లించకుండా ఉడాయించిన సంఘటనలు కూడా ఉన్నాయి. గతంలో నకిరేకల్ ప్రాంత రైతులు రూ.70లక్షలు కూడా నష్టపోయి పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా పెట్టారు.

మార్కెట్‌తోనే కష్టాలు దూరం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 40వేల ఎకరాల్లో నిమ్మ తోటలు సాగవుతున్నాయి. ఏటా రూ.300 కోట్లపైగా వ్యాపారం జరుగుతుంది. ఏటా 2.50 లక్షల టన్నులకు పైగా నిమ్మ దిగుబడులు వస్తున్నాయి. నిమ్మ తోటలు గణనీయంగా ఉన్న ఉమ్మడి జిల్లాలో మార్కెట్ లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి నిండా మునుగుతున్నారు. నకిరేకల్ నిమ్మ మార్కెట్ పూర్తయితే రైతుల కష్టాలు ఇక దూరం కానున్నాయి.

ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తాం..



నకిరేకల్‌లో రూ.2.50కోట్లతో నిర్మిస్తున్న నిమ్మ మార్కెట్ నిర్మాణ పనులు ఈనెలాఖరుకు పూర్తి కానున్నాయి. శంకుస్థాపన చేసిన ఐదు మాసాల్లోనే పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నాం. ఈ మార్కెట్ ప్రారంభమైతే నిమ్మ రైతులకు కొంత మేర ఊరట లభించనుంది. మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపడుతున్నాం.

- వెంకన్న, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్

ఇచ్చిన హామీని నెరవేర్చా..



ఎన్నికల హామీల్లో భాగంగా ఈ ప్రాంత నిమ్మ రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చా. నకిరేకల్‌లోని చీమలగడ్డలో నిమ్మమార్కెట్ వచ్చేనెలలో అందుబాటులోకి రానుంది. ఇక నిమ్మరైతుల ఆశలు ఫలించనున్నాయి. గత పాలకులు నిమ్మ రైతుల కష్టాలను ఏనాడు పట్టించుకోలేదు.

- వేముల వీరేశం, ఎమ్మెల్యే, నకిరేకల్

ఫ్యామిలీ.. సర్కస్!

- పొట్టకూటికి ఊరూరా తిరిగి విన్యాసాలు చేస్తున్న కుటుంబం
- దాతలు ఇచ్చే డబ్బులే వారి జీవనాధారం
- కళాకారులను ఆదుకోవాలని వినతి



మూడు బిందెలు మోస్తూ సైకిల్ తొక్కుతూ..

బతుకు చిత్రం

నడిగూడెం(కోదాడ):

వీధినాటకాలు అంతరించిపోతుండడంతో సర్కస్‌నే జీవనాధారంగా ఎంచుకుంది ఆ కుటుంబం. నాడు తమ తాతాముత్తాలు నేర్పిన పలు విన్యాసాలను ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతోంది. ఒకచోట కాదు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, ఒడిశా తదితర రాష్ట్రాల్లో ఈ సర్కస్ విన్యాసాలను ప్రదర్శిస్తూ జీవనోపాధి పొందుతోంది.

పొట్టతిప్పలకు..

అనంతపురం జిల్లా కదిరి మండలం ఎదురుదొడ్డి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సిందె కుల్లాయప్పది. తమ వంశస్తులు నేర్పిన సర్కస్‌లో పలు రకాల విన్యాసాలను నేర్చుకుని ఊరూరా తిరుగుతూ, కుటుంబ సభ్యులు ప్రదర్శనలు ఇస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఈ విన్యాసాలను తిలకించిన ప్రజలు ఇచ్చే కాస్తోకూస్తో ఆర్థికసాయంతో ఆ కుటుంబం పూట గడుస్తుంది.

విన్యాసాలు ఇవే..

నీటితో ఉన్న మూడు బిందెలతో సైకిల్ నడపడం, ముగ్గురిని సైకిల్ ఎక్కించుకుని తొక్కడం, అగ్ని సర్కస్, 100 కిలోల బండను ఎదురొమ్ముపై పగలగొట్టడం, 5 బైక్‌లతో జంపింగ్ చేయించడం, ఎడ్ల బండిని మీదనుంచి పోనివ్వడం, ముఖ్యంగా 30 నిమిషాల పాటు భూమిలో జీవ సమాధి తదితర విన్యాసాలు చేస్తున్నారు.



ఎడ్లబండితో చేస్తున్న విన్యాసం



మహిళ పైనుంచి బైక్‌ను పోనిస్తూ..


30 ఏళ్లుగా చేస్తున్నాం



నా చిన్నతనాన మా తాతలు తోలుబొమ్మలాటలు, బుర్రకథలు, హరికథలు చెప్పేవారు. వారి తరం తర్వాత వాటికి ఆదరణ కరువవడంతో సర్కస్ నేర్చుకుని 30ఏళ్లుగా ప్రదర్శనలు ఇస్తూ జీవనం కొనసాగిస్తున్నాం.

- సింధె కుల్లాయప్ప

కళాకారులను ఆదుకోవాలి



ప్రస్తుతం సర్కస్‌లు కూడా అంతరించిపోతున్నాయి. పొట్ట నింపుకోవడానికి ప్రమాదకరమైన విన్యాసాలు ప్రదర్శిస్తున్నాం. మా లాంటి కళాకారులను ప్రభుత్వాలు ఆదుకోవాలి. సర్కస్‌ను భావితరాల వారికీ నేర్పుతాం.

- సాయికృష్ణ

విన్యాసాలు అలవాటయ్యాయి



చిన్ననాటి నుంచి విన్యాసాలు చేయడం అలవాటైంది. ముఖ్యంగా 30 నిమిషాల పాటు భూమిలో జీవసమాధిగా ఉండడం చాలా శ్రమతో కూడినది. ఇవన్నీ పొట్ట తిప్పల కోసం చేసుకుంటున్నాం.

-గంగోత్రి

ఆధ్యాత్మికం

ముగ్గురు రాజుల పండుగకు ముస్తాబు

- నేటినుంచి కేతేపల్లి జపమాల చర్చిలో క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు
- మూడు రోజులపాటు జరగనున్న వేడుకలు

కేతేపల్లి(నకిరేకల్):

ముగ్గురు రాజుల పండగ(క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు) నిర్వహణకు కేతేపల్లి జపమాలమాత చర్చి ముస్తాబైంది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పండగ సందర్భంగా రంగురంగుల విద్యుద్దీపాలు, పూలమాలలు, కాగితాలతో చర్చిని అందంగా అలంకరించారు. చర్చి ఆవరణలో మేరిమాత గుహ, ఫౌంటేన్, పశువుల పాకలను అలంకరణలతో అందంగా ముస్తాబు చేశారు. ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపే సంఘటనను తెలిపేదే క్రీస్తుసాక్షాత్కారం. క్రీస్తు సాక్షాత్కారానికి ప్రతీకగా 1956లో రాష్ట్రంలోనే మొదటగా కేతేపల్లిలో క్రీస్తు సాక్షాత్కార చర్చిని నిర్మించారు. నాటినుంచి ప్రతిఏటా జనవరి 5,6,7తేదీలలో కేతేపల్లి చర్చిలో ముగ్గురు రాజుల పండుగను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ.

- ఈ నెల 5న సాయంత్రం ఉత్సవాల ప్రారంభం, ముగ్గురు రాజుల నాటిక ప్రదర్శన, క్రీస్తుజన్మ వృత్తాంతాన్ని తెలిపే ప్రసంగాలు, ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తారు.
- 6వ తేదీన జిల్లా బిషప్ సందేశం, మత గురువులు, మతకన్యల ప్రత్యేక పూజలు, సాయంత్రం క్రీస్తుకు కొవ్వొత్తుల సమర్పణ, జెండా ప్రదర్శన.
- 7న శాంతి ప్రదర్శన, దీపారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉత్సవాల్లో జిల్లాతో పాటు పొరుగు జిల్లాల్లోని వివిధ చర్చిల ఫాదర్లు, మతకన్యలు, అధిక సంఖ్యలో హాజరవుతారు.





చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీస్తు జననపాక

అందంగా అలంకరించిన చర్చి లోపలిభాగం



విద్యుత్ వెలుగుల్లో కేతేపల్లి జపమాల చర్చి

హలో సాక్షి..
హుజూర్‌నగర్ 9603158840, నేరేడుచర్ల 9705346239, చింతలపాలెం 9949173418, మఠంపల్లి 9490419412, గరిడేపల్లి 9705346250, మేళ్లచెరువు 9030921094

సాక్షి సూర్యాపేట
శుక్రవారం | జనవరి | 5 | 2018

మన హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ : గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలోని ప్రధాన వీధి వెంట డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక వీధిలోనే మురుగు నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

ఫొటో పంపినవారు : పురుషోత్తంగౌడ్, కీతవారిగూడెం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

చివరికి కన్నీళ్లే



కాల్వలో నిరసన తెలుపుతున్న రైతులు

ఆయకట్టులో ఎన్‌ఎస్‌పీ కాలువ చివరి భూములకు సాగునీరందక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో ఆన్,ఆఫ్ పద్ధతిలో సాగునీరు విడుదల చేసిన ఎన్‌ఎస్‌పీ అధికారులు మానిటరింగ్ చేపట్టక పోవడం వల్ల చివరి భూములకు వరకు నీరు వెళ్లడం లేదు. మరోవైపు వరినార్లు పోసుకొని నాట్లు వేసేందుకు ఎదురు చూస్తున్న రైతులకు సాగునీరు రాక తీవ్ర మనోవేదనలో కొట్టుమిట్టాడుతున్నారు.

- కాల్వ చివరి భూములకు అందని సాగునీరు
- సాగునీటి కోసం రైతుల ఎదురు చూపులు
- అదును దాటుతుండటంతో ఆందోళన
- సాగునీటి మానిటరింగ్ చేపట్టాలని డిమాండ్

హుజూర్‌నగర్ :

సాగర్ ఎడమ కాలువ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కింద గల మట్టపల్లి, గుండ్లపల్లి, అమరవరం, అంజలీపురం, అల్లీపురం, లింగగిరి, శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన సుమారు 5 వేల ఎకరాలకు ఎన్‌ఎస్‌పీ సాగునీరు అందని పరిస్థితి నెలకొంది. రబీ సాగుకుగాను ఎన్‌ఎస్‌పీ అధికారులు విడుదల చేసిన 8 విడతల ప్రణాళిక ప్రకారం గత డిసెంబర్ 10న సాగర్ ప్రాజెక్ట్ నుంచి మొదటి దఫాగా సాగునీరు విడుదల చేసి అదేనెల 24వ తేదీన నిలిపి వేశారు. రెండవ దఫాగా 28న సాగర్ నుంచి నీరు విడుదల చేసినప్పటికీ నేటివరకు ఆయా మేజర్లు, మైనర్లకు నీరు చేరకపోవడంతో రైతులు నీటి కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం మరో ఆరువిడతల్లో ఏప్రిల్ 5న నీరు నిలిపివేయనున్నారు. ప్రస్తుత రబీ సీజన్ అదను దాటిపోతుండగా వరి నాట్లు పూర్తి చేయని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మొదటి దఫాగా వచ్చిన నీటితోపాటు బోర్లు, బావుల ఆధారంగా వరినాట్లు వేసిన వారికి నీరు సరిపోక వేసిన వరినాట్లు ఎండిపోతున్నాయి. ముక్త్యాల మేజర్‌కు డిజైన్ డిశ్చార్జ్ మేరకు సాగునీరు విడుదల చేసి కాలువ పరిధిలోని మేజర్లు, మైనర్లకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి చివరి భూములకు నీరందేలా ఎన్‌ఎస్‌పీ అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

దుక్కులు ఎండిపోతున్నాయి



ముక్త్యాల కాలువ పరిధిలోని మేజర్లు, మైనర్లకు నేటి వరకు నీరందక పోవడంతో ఆయా కాలువల కింద దుక్కులు నీరందక ఎండిపోతున్నాయి. రోజు రోజుకు వరినార్లు ముదిరిపోతున్నాయి. ఎన్‌ఎస్‌పీ అధికారులు తక్షణమే స్పందించి చివరి భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలి.

-ములకలపల్లి సీతయ్య, సీపీఎం మండల కార్యదర్శి

న్యూస్ బాక్స్

పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి



అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

హుజూర్‌నగర్ : పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని 9వ వార్డులో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, తడి, పొడి చెత్తను వేరువేరుగా బుట్టలలో వేసి సిబ్బందికి అందజేయాలన్నారు. స్వచ్ఛయాప్‌ను ఇంటర్‌నెట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.నర్సింహ, కౌన్సిలర్ తేజావత్ రవినాయక్, ఏఈ వినోద్, కనకదుర్గ, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న రామలింగం కుటుంబ సభ్యులు

గరిడేపల్లి : పొనుగోడులో గురువారం ఎడమ కాల్వలో పడి మృతి చెందిన యల్లావుల రామలింగం మృతిపై పలు అనుమానాలు ఉన్నాయంటూ ఆయన భార్య జానకమ్మతో పాటు బంధువులు, కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జానకమ్మ మాట్లాడుతూ తన భర్త కాల్వలో పడి మృతి చెందలేదన్నారు. జోగు వెంకట్‌రెడ్డి మోటారు వేసేందుకు తీసుకెళ్లగా విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోయినట్లు అనుమానం ఉందన్నారు. ఈ విషయంపై విచారణ జరిపి తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మృతదేహానిపోస్టుమార్టం నిర్వహిస్తే వాస్తవాలు బయటపడే అవకాశం ఉందని, పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తరువాత దర్యాప్తు పూర్తిస్థాయిలో చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో పొనుగోడు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఐక్య కూటమి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదిరెడ్డి

చింతలపాలెం : ప్రజావ్యతిరేఖ విధానాలపై వామపక్ష ఐక్య కూటమి ఏర్పడి రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై పోరాటం చేస్తాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లేపల్లి ఆదిరెడ్డి అన్నారు. గురువారం చింతలపాలెంలో నిర్వహించిన ఆ పార్టీ మండల ప్రథమ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో మతతత్వం, హిందూత్వం పోత్సహించి ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆరోపించారు. ఆదివాసీ, లంబాడీలపై దాడులకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తొలుత సీపీఐ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉస్తేల సృజన, సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, ఉస్తేల నారాయణరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ గోనె లక్ష్మీఅంకయ్య, అబ్దుల్ బాషా, జియాలుద్దీన్, చంద్రయ్య, వెంకటరెడ్డి, సైదులు, రామారావు, పిచ్చయ్య, ఏసు, లక్ష్మి, ఖాసీంబీ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



విద్యార్థులతో దాతలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని బంజారా అనాథ పిల్లల వసతి గృహంలోని విద్యార్థులకు గురువారం నందిగామకు చెందిన అనూషాదేవి దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణానికి చెందిన కుత్తికొండ కుటుంబరావు పండ్లు, స్వీట్లు తదితర తినుబండారాలను అందజేశారు. అనంతరం విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జానకి, కవిత, శరత్‌చంద్ర, ఊరె వెంకయ్య, నరేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్


బిల్లులు మంజూరు చేయాలి



హుజూర్‌నగర్ : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే బిల్లులు మంజూరు చేసి అందజేయాలి. గత ప్రభుత్వ పాలనలో మంజూరైన వేలాది ఇళ్లకు నేటి వరకు బిల్లులు అందకపోవడంతో ఆ నిర్మాణాలు నిలిచిపోయాయి అధికార, ప్రతిపక్ష నాయకులు ఎవరికి వారుగా పట్టించుకోక పోవడంతో లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

-వేముల శేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మన హుజూర్‌నగర్
సాక్షి సూర్యాపేట
శుక్రవారం | జనవరి | 5 | 2018

సమస్యల పరిష్కారమే ధ్యేయం

గరిడేపల్లి : ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీమాస్ పనిచేస్తుందని టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు షేక్.యాకుబ్ అన్నారు. గురువారం అబ్బిరెడ్డిగూడెంలో టీఎంఎఎస్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా తమ హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాడాలన్నారు. ఎన్నికలలో ఎన్నో హామీలను ఇచ్చి ఓట్లు వేయించుకున్న పాలకులు హామీలను విస్మరించారన్నారు. కార్యక్రమంలో రేవూరి కోటయ్య, జానయ్య, దావోజి, జ్యోతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



దొనబండతండాలో మాట్లాడుతున్న పాండునాయక్

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

మఠంపల్లి : ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని స్థానిక సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు భూక్యా పాండునాయక్ అన్నారు. గురువారం దొనబండతండా, జామ్లాతండా, ఉమ్లాతండా, రఘునాథపాలెం, వెంకటాయపాలెం, మంచ్యాతండా, చెన్నాయిపాలెంలలో టీమాస్ జిల్లా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, మాళోతు బాలు, నాగేశ్వరరావు, సైదులు, దాసు, వెంకటనారాయణ, చినవెంకటరెడ్డి, కోటయ్య, రన్‌మియా, వాలి తదితరులున్నారు.

గిరిజనులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

మేళ్లచెరువు : గిరిజనులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని టీమాస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం టీ మాస్ ఆధ్వర్యంలో మండలంలోని కందిబండ, హేమ్లాతండా గ్రామాల్లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు వట్టెపు సైదులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి ఈ సర్వేలో తేలిన అంశాలపై ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో ధరావత్ శ్రీరాం, సీతమ్మ, అశోక్, రవీంద్ర, నెహ్రూ, కృష్ణ, నాగరాజు, సీత్యా, సునీత, నర్సమ్మ, పాపయ్య తదితరులున్నారు.

నియోజకవర్గ రంగస్థల కళాకారుల కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న కంబాల శ్రీనివాస్



మఠంపల్లిలో ఎన్నికైన రంగస్థల కళాకారుల కమిటీ

హుజూర్‌నగర్ : నియోజకవర్గ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం నూతన కమిటీని పట్టణంలోని టౌన్‌హాల్‌లో గురువారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కంబాల శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, భాస్కరుని రామారావు, అధ్యక్షుడిగా మోర్తాల సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా షేక్ ముస్తఫా, ప్రధాన కార్యదర్శిగా గుంటి పిచ్చయ్య, సహాయ కార్యదర్శిగా గుండు వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా కందిబండ శ్రీనివాస్, కోశాధికారిగా కొట్టుబాబు, కార్యవర్గ సభ్యులుగా గొట్టం పెద కాశయ్య, పెరుమాళ్ల రాములును ఎన్నుకున్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు పశ్య గోపిరెడ్డి, ధర్మూరి వెంకటేశ్వర్లు, చిలకరాజు నర్సయ్య, ధూళిపాళ రామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలోని జ్యోతి ప్రకాశ్ యువజన నాట్య కళామండలి కార్యాలయంలో గురువారం నియోజకవర్గ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా బోనగిరి ప్రకాశ్‌బాబు, ప్రధాన కార్యదర్శిగా కొత్తా భద్రయ్యాచారి, గౌరవ అధ్యక్షుడిగా వీరంరెడ్డి వెంకటరెడ్డి, గౌరవ సలహాదారులుగా షేక్ సైదులు, బత్తిని ధర్మయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా షేక్ మౌలాలీ, కట్టా రాంరెడ్డి, సహాయ కార్యదర్శిగా పి.రాజ్యలక్ష్మి, కోశాధికారిగా పుట్టా సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా షేక్ బాలసైదా, పెదప్రోలు పుల్లయ్య, ప్రచార కార్యదర్శులుగా సాముల శ్రీనివాసరెడ్డి, చింతకాయల శ్రీనివాస్‌యాదవ్, మరికొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంజీవరెడ్డి, జోజి, భిక్షం, చారి, హనుమారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఖాసీం, వెంకటేశ్వర్లు, పరిపూర్ణాచారి, బలరామయ్య, నాగేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, సత్యావతి, రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామపంచాయతీ ఆధీనంలోని మంచినీటి సరఫరా విద్యుత్ మోటార్ ఏర్పాటులో నిధులు దుర్వినియోగం జరిగాయంటూ స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం ఈవోపీఆర్‌డీ ఎం.జానకిరాములు విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి బోరుకు కంపెనీ మోటార్ కోసం పంచాయతీ నిధులు వెచ్చించగా అసెంబుల్డ్ మోటార్‌ను ఏర్పాటు చేసినట్లు ఉపసర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు విచారణ చేయగా.. అది నిజమేనని తేలిందన్నారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు.

మంద కృష్ణ మాదిగ అరెస్ట్‌కు నిరసనగా రాస్తారాకో

మేళ్లచెరువు : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా ఆ సంఘం అనుబంధ సంఘాల నాయకులు గురువారం మేళ్లచెరువు మెయిన్‌రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే మందకృష్ణపై అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. అక్రమకేసులు ఎత్తివేసి విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో చడపంగు శ్రీకాంత్ మాదిగ, దేవపంగు ఆరోణు, బాలచంద్రుడు, వట్టేపు సైదులు, కొండయ్య, చిలక నాగేశ్వరరావు, విజయ్ భాస్కర్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

అత్తపై దాడి చేసిన అల్లుడి అరెస్ట్

చింతలపాలెం : అత్తపై దాడి చేసిన అల్లుడిను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు ఎస్ఐ పరమేష్ గురువారం తెలిపారు. మండలంలోని తమ్మారంలో అత్త లక్ష్మిపై దాడి చేసి గొంతు కోయడమే కాకుండా ఆత్మాహత్య ప్రయత్నం చేసిన చిల్లా నర్సింహారావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వివరించారు

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

నేరేడుచర్ల : గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మూసీఒడ్డు సింగారం సర్పంచ్ సురభి సైదమ్మ అన్నారు. గురువారం ఆమె పాలకీడు మండలం మూసీఒడ్డు సింగారంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం సభ్యులకు టీవోటీలు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డిలు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి నాగపద్మజ, అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మి, వార్డు సభ్యులు, సమభావన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

నేరేడుచర్ల : పాలకీడు మండలం బొత్తలపాలెంలో అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని టీమాస్ జిల్లా నాయకుడు కె.అనంతప్రకాశ్ అన్నారు. గురువారం టీమాస్ బృందం బొత్తలపాలెంలో పారిశుద్ధ్యాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగితెలుసుకోవడంతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య నిర్వాహణను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో టీమాస్ నాయకులు వీరభద్రం, సాయిలు, సైదులు, సైదయ్య పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నేరేడుచర్ల : పాలకీడు మండలంలోని బొత్తలపాలెంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువులకు గాలికుంటూ వ్యాధినివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో 377 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ వెంకన్న, జీవ మిత్రలు వంశీ, నాగరాజు, నవీన్, మధు, దేవి పాల్గొన్నారు. అలాగే పెంచికల్‌దిన్నెలో పశువైద్యాధికారి బి.రవినాయక్ ఆధ్వర్యంలో 516 పశువులకు గాలికుంటూ వ్యాధినివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మురళి, గోపాలమిత్రలు సైదులు, లింగయ్య పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

మేళ్లచెరువు : మామిడి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పూత నిలిచి దిగుబడి వస్తుందని హుజూర్‌నగర్ ఉద్యానవన అధికారి కన్న జగన్ సూచించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన కందిబండలోని మామిడి తోటలను పరిశీలించారు. మామిడి పూత లేటుగా వస్తుండడంతో పాటు మంచు తీవ్రత ఎక్కువగా ఉండడంతో పూత నిలవడం లేదని, ఇందుకు రైతులకు అవలంబించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

రైతులకు పాలక్యాన్ల పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో గురువారం వీటీ డైరీ వద్ద పాలు పోసే రైతులకు డైరీ మేనేజర్ గుండు రామాంజిగౌడ్ ఆధ్వర్యంలో పాలక్యాన్లను సర్పంచ్ సంకబుడ్డి నర్సయ్య, ఎంపీటీసీ బచ్చు ధనమ్మలు పంపిణీ చేశారు. పాల రైతులకు నూతన సంవతసరం సందర్భంగా ఉచితంగా పాలక్యాన్లు అందించటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కీత వెంకన్నతో పాటు పలువురు పాల్గొన్నారు.

Zone Guide

షాదీఖానా కమిటీ చైర్మన్‌గా ఎస్‌డి. మున్నా



నియామక పత్రం అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణ షాదీఖానా కమిటీ చైర్మన్‌గా ఎస్‌డి.మున్నా (షంషుద్దీన్)ను నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి ఆయనకు అందజేశారు. గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ షాదీఖానాకు నూతనంగా కమిటీని నియమించడం జరిగిందని, తనతోపాటు ఎస్‌కె. ముంతాజ్, ఎండి.జిలానీ, ఎండి. సిరాజుద్దీన్, ఎండి.మునీరుద్దీన్‌లను కమిటీ సభ్యులుగా నియమించారన్నారు. షాదీఖానా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

గ్రామజ్యోతి కమిటీలకు అవగాహన

చింతలపాలెం : తమ్మారంలో గ్రామజ్యోతి (జీపీడీపీ) నిర్వాహణ కమిటీలకు అవగాహన సమావేశాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్‌లు నర్సింహారావు, హన్మంతరావులు కమిటీల విధులు బాధ్యతలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదిలక్ష్మీవెంకటరెడ్డి, ఉపసర్పంచ్ లకావత్ సైదులు, పంచాయతీ కార్యదర్శి సైదులు, వార్డు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

కేవీకే క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త లవకుమార్

గరిడేపల్లి : ఆధునిక వ్యవసాయ పద్ధతులు జీవ సాంకేతిక విజ్ఞానంపై అవగాహన కోసం నేరేడుచర్ల జూనియర్ కళాశాలకు చెందిన బైపీసీ విద్యార్థులు గురువారం కేవీకేను సందర్శించినట్లు శాస్త్రవేత్త బి.లవకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ, వ్యవసాయంతో పాటు నూతన సాంకేతిక అంశాలలో పరిజ్ఞానాన్ని పొందడానికి క్షేత్ర సందర్శనలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. జీవ సాంకేతిక అంశాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శాస్త్రవేత్త వివరించారు. అనంతరం విద్యార్థులకు వర్మీకంపోస్టు తయారీ, జీవన ఎరువులు తయారీవాడకం, అజోల్లా, సాగు, పుట్టగొడుగులు పెంపకం, పట్టుపురుగులు పెంపకం, ఔషదమొక్కల ఉపయోగాలు, చేపల పెంపకం, పంటలసాగు, పద్ధతులపై క్షేత్రస్థాయిలో శాస్త్రవేత్తలు జి.నర్మద, ఎం. రంగారెడ్డి, ఎన్.సుగంది, డి.సురేష్, ఆర్.లక్ష్మి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జువాలజీ లెక్చరర్ పి. వెంకటరమణ, బోటనీ లెక్చరర్ జె.పోషయ్య, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరానికి చెందిన 48 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి చెక్కు పంపిణీ

హుజూర్‌నగర్ : పట్టణంలోని 1వ వార్డుకు చెందిన గొల్లగోపు నాగరాజుకు గురువారం నగరపంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ రూ.8 వేల నగదు చెక్కును స్థానికంగా అందజేశారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు నాగరాజు ఇంటి సమీపంలో పిడుగు పడి ఆస్తి నష్టం జరగగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం మంజూరైందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పిల్లి శ్రీనివాస్, రవినాయక్, ఎస్‌డి.మున్నా పాల్గొన్నారు.



రూపాయి కూడా ఎక్కువ ఇవ్వొద్దు

కోదాడ : నిత్యావసరమైన గ్యాస్ సిలిండర్‌పై గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులను నిలువు దోపిడి చేస్తున్నాయి. ఒక్క సిలిండర్‌కు రూ.809 తీసుకోవాల్సి ఉండగా ఏకంగా రూ.860 నుంచి 900 వసూళ్లు చేస్తున్నారు. ప్రజల నుంచి ఎన్ని ఫిర్యాదులు వచ్చినా పట్టించుకొనే నాథుడే లేడు. తాజాగా కోదాడ ఆర్డీఓ భిక్షానాయక్ గ్యాస్ సిలిండర్ల అధిక వసూళ్లపై స్పందించారు.ఏజెన్సీలు ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసిన సీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ల ధరలు, సరఫరాపై ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.



- సిలిండర్‌కు రూ.809 తీసుకోవాలి
- 30 కిలోమీటర్లు దాటితే రూ.15 అదనం
- ఎక్కువ అడిగితే నేరుగా నాకే ఫిర్యాదు చెయ్యొచ్చు
- కోదాడ ఆర్డీఓ భిక్షానాయక్

ప్రశ్న : సిలిండర్ ధర ఎంత? వినియోగదారులు ఎంత చెల్లించాలి?

జవాబు : ఇంటి అవసరాలకు వాడే గ్యాస్ సిలిండర్ ధర ఈ నెల రూ.809. అన్ని రకాల గ్యాస్ ఏజెన్సీలు ఇదే ధరను తీసుకోవాలి. దీనికి ఒక్క రూపాయి ఎక్కువగా తీసుకున్నా వెంటనే ఫిర్యాదు చేయాలి. తప్పని సరిగా బిల్లు తీసుకోవాలి. 30 కిలోమీటర్ల దూరం దాటితే మాత్రం అదనంగా రూ.15 తీసుకోవాలి

ప్రశ్న : అధికంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి?

జవాబు : ఇది వాస్తవమే. నాకు కూడ కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు వస్తున్నాయి. కొంత మంది సర్పంచ్‌లు కూడ ఫిర్యాదు చేస్తున్నారు. 860 నుంచి 900 వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏజెన్సీల వారు డెలివరీ బాయ్స్ తీసుకుంటున్నారని అంటున్నారు. దీనిపై సమగ్రంగా విచారిస్తాం.

ప్రశ్న : నియంత్రణకు ఏమి చేస్తారు?

జవాబు : ముందు గ్యాస్ ధరపై విస్తృత ప్రచారం నిర్వహిస్తాం. బిల్లులు తప్పని సరిగా ఇవ్వాలి, వినియోగదారులు కూడ బిల్లు అడిగి తీసుకోవాలి.

ప్రశ్న : సబ్సిడీ జమకావడం లేదనే అంటున్నారు..?

జవాబు : సబ్సిడీ ప్రతి నెలా బ్యాంకులో జమకావాలి. అలా కావడం లేదని కొంతమంది ఫిర్యాదు చేశారు. దీనిపై కూడ విచారణ చేస్తాం.

ప్రశ్న : అవగాహన కల్పించడానికి ఏమి చేస్తారు?

జవాబు :గ్యాస్ డెలవరీ చేసే ప్రతి వాహనంపై రెండు వైపుల ధరల పట్టికను పెద్దగా పెట్టిస్తాం. అంతకు ఒక్క పైసా ఎక్కువ తీసుకున్నా ఏజెన్సీ నిర్వాహకులను బాధ్యులను చేసి సీజ్ చేస్తాం.

ప్రశ్న : డెలవరీబాయ్స్ సమస్య ఎలా పరిష్కరిస్తారు?

జవాబు : ఏజెన్సీలలో ఎంతమంది బాయ్స్ ఉన్నారు? వారికి కనీస వేతనాలు ఇస్తున్నారా లేదా? కార్మికశాఖ ద్వారా పరిశీలిస్తాం. వారికి సక్రమంగా జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ ఇచ్చే విధంగా చూస్తాం. దీనిపై త్వరలోనే ఏజెన్సీలకు, వినియోగదారులతో సమావేశం ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న : అధికంగా వసూలు చేస్తే..

జవాబు : వినియోగదారులు రూ.809 ఒక్క రూపాయి కూడ ఎక్కువ ఇవ్వవద్దు. అదనంగా డిమాండ్ చేసినా, సిలిండర్ ఇవ్వకపోయినా నేరుగా నా నంబర్ 98491 51535 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.



కోదాడ : కోదాడ మండలం భీక్యాతండాలోని 1వ వార్డులో సరైన డ్రెయినేజీ లేక మురుగునీరు రోడ్డుమీద పారుతోంది. దీంతో వీధుల్లో దుర్వాసన వస్తుంది.

ఫొటో పంపినవారు : బాణోతు సైదా, బీక్యాతండా

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

న్యూస్ బాక్స్

గెజిటెడ్ సంతకం ఇబ్బందిగా ఉంది

కోదాడ : కల్యాణలక్ష్మి, షాదీముబారాక్ దరఖాస్తులకు గెజిటెడ్ సంతకం తప్పని సరిచేయడంతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, దరఖాస్తుపై గెజిటెడ్ సంతకం లేకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ మహిళామోర్చ నాయకులు గురువారం కోదాడ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహిళామోర్చా నాయకులు నూనె సులోచన, ముదిరెడ్డి కౌసల్య, వెంకటలక్ష్మి, రాజకుమారి, ఊర్మిళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పునఃప్రతిష్ఠకు సహకరించాలి

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలో మార్చి 8వ తేదీన నిర్వహించే బొడ్రాయి పునఃప్రతిష్ఠకు పట్టణ ప్రజలు తమ శక్తి మేర విరాళాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని బొడ్రాయి ఆయా కమిటీల సభ్యులు కోరారు. గురువారం పట్టణంలోని బొడ్రాయి వద్ద జరిగిన కార్యక్రమంలో వారు విరాళాల సేకరణ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ, ముత్యాలమ్మ గుడి, రైతు సంఘం కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న అనిత

కోదాడఅర్బన్ : పట్టణంలోని 22వ వార్డులో ఆర్థికసంఘం నిధులు, మున్సిపల్ జనరల్ ఫండ్ రూ.16లక్షలతో నిర్మించే సీసీరోడ్డు నిర్మాణ పనులను గురువారం చైర్‌పర్సన్ వంటిపులి అనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ శశిధర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ కేఎల్ఎన్ ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ వార్డులో ప్రజల సౌకర్యం అన్ని వీధుల్లో డ్రెయినేజీలు, సీసీరోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కందుల అమరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పార సీతయ్య, గార్లపాటి వీరారెడ్డి, నాయకులు కందరబోయిన వేలాద్రి, బాల బోయిన శ్రీనివాస్, నెమ్మాది భద్రయ్య, కమలాకర్, శంకర్‌రావు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి



వార్డుల్లో సమస్యలు తెలుసుకుంటున్న టీమాస్ బృందం

కోదాడఅర్బన్ : పట్టణంలోని 24వ వార్డులో గురువారం టీమాస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని రాజీవ్‌నగర్‌లో పలు సమస్యలను గుర్తించారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు, పాలకవర్గం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీమాస్ పట్టణ కమిటీ చైర్మన్ ఉప్పతల శ్రీనివాసరావు, సభ్యులు కర్ల సుందర్‌బాబు, బాగ్దాద్, మునీర్, సంగిశెట్టి గోపాల్, చంద్రం, భాగ్యమ్మ, సతీష్, కుక్కడపు ప్రసాద్, నక్కా గోపి, దాసరి శ్రీనివాస్, ఎం.ముత్యాలు, నవీన్, పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నియంతృత్వ పాలన సాగిస్తున్న టీఆర్ఎస్



మాట్లాడుతున్న మల్లయ్యయాదవ్

కోదాడఅర్బన్ : టీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేవారిని, నిరసన కార్యక్రమాలను చేపట్టేవారిని అరెస్ట్ చేయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నియంత పాలన సాగిస్తోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లయ్యయాదవ్ విమర్శించారు. గురువారం కోదాడ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కులాల వారిగా చిచ్చు పెట్టి వివిధ వర్గాల మధ్య వైషమ్యాలను ప్రభుత్వం పెంచిపోషిస్తోందని ఆయన ఆరోపించారు. నీళ్ల, నిధులు, నియామకాలు అలంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు వాటిని మరచి ఓట్లు, సీట్లు లక్ష్యంగా పనిచేస్తున్నాడన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈనెల 18వ తేదీ నుంచి పల్లె పల్లెకు తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఓరుగంటి ప్రభాకర్, కౌన్సిలర్ దండా వీరభద్రం, నాయకులు నంబూరి సూర్యం, కొల్లు నర్సయ్య, సాతులూరి గురవయ్య, సంపెట ఉపేందర్, చీమా శ్రీను, వెంకటరత్నం, బడేసాబ్, పుల్లయ్యగౌడ్ ఉన్నారు.

లోకల్ వాయిస్

కొత్త భవనాలు నిర్మించాలి



నడిగూడెం : సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. గోడలు, పైకప్పు పెచ్చులూడుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులుఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయాలి.

-మొక్క శ్రీను, సిరిపురం

రహదారిని పునర్నిర్మించాలి



నడిగూడెం : రత్నవరం ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. లోతైన గుంతలు ఏర్పడ్డాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదు.

-రామిని కోటిరెడ్డి, రత్నవరం

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



శ్రీనివాస : హలో..
రంగా : ఒక్క క్షణం
శకుంతల : ప్రాజెక్ట్ జడ్
వెంకటేశ్వర : ఎంసీఏ
సాయికృష్ణ : 2 కంట్రీస్
కృష్ణప్రియ : అమెజాన్ అడ్వంచర్

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



నడిగూడెం : శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయనున్నట్లు మునగాల సీఐ శివశంకర్‌గౌడ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో పోలీసు వ్యవస్థను బలోపేతం చేస్తామని, ప్రజలకు, పోలీసులకు మధ్య స్నేహభావ సంబంధాలను పెంపొందించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట నడిగూడెం ఎస్‌ఐ వి.నారాయణరెడ్డి ఉన్నారు.

మోతె : గ్రామాల్లో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని మునగాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై శ్రీకాంత్‌గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాఠశాలలను సందర్శించిన ఎస్సార్పీలు



మోతె : మండల పరిధిలోని రావిపహాడ్, లాల్ తండా ప్రభుత్వ పాఠశాలలను గురువారం స్టేట్ రిసోర్స్ పర్సన్స్ ఎర్రంశెట్టి రాంబాబు, జిల్లా నోడల్ అధికారి ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే విద్యార్థుల అభ్యాసనాభివృద్ధి, సమగ్ర మూల్యాంకనంలో భాగంగా పాఠశాలలను విజిట్ చేస్తున్నామన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల పనితీరుపై రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధన సంస్థకు నివేధికలను అందజేస్తామన్నారు. వారి వెంట హెచ్‌ఎం కేవీ రామనర్సయ్య, ఉపాధ్యాయులు సీహెచ్ శ్రీనివాసరెడ్డి, విజయలక్ష్మి, బాలు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ రాస్తారోకో



నడిగూడెంలో రాస్తారోకో చేస్తున్న నాయకులు



మోతె : రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

నడిగూడెం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆ సంఘం నాయకులు రాస్తారోకో నిర్వహించారు. రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసుల జోక్యం చేసుకోని రాస్తారోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు దున్నా రాజు, నాయకులు పాతకొట్ల రేణుబాబు, కుమారి, శ్రీకాంత్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

మోతె : మందకృష్ణమాదిగ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గురువారం మండల కేంద్రంలోని ఖమ్మం –సూర్యాపేట రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల యలయ్యమాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో సంగయ్య, రామాంజీ, బైరపంగు సుధాకర్, సైదులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పూలే అవార్డుల ప్రదానం



రాష్ట్రస్థాయి ప్రశంసపత్రాలు అందుకున్న వారితో రుక్కారావు



అవార్డు అందుకుంటున్న కొల్లు లక్ష్మీనారాయణ

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెనికి చెందిన మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త నరాల రుక్కారావు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో ఆయనకు ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు యేపూరి వెంకటేశ్వరరావు మెమెంటోతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో పాటు హరితహారం, తెలంగాణ వినియోగదారుల హక్కుల కోసం చేసిన కృషిని గుర్తించి తనను ఈ అవార్డుకు ఎంపికచేసినట్లు రుక్కారావు తెలిపారు.

చిలుకూరు : పర్యావరణ పరిరక్షణకు వివిధ కార్యక్రమాలు చేపట్టినందుకుగాను సావిత్రీబాయి పూలే అవార్డును తనకు బహుకరించినట్లుగా చిలుకూరుకు చెందిన పర్యావరణ ఉద్యమవేత్త, కవి, రచయిత కొల్లు లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3వ తేదీన హన్మకొండలో అంబేద్కర్ భవన్‌లో జరిగిన సావిత్రీబాయిపూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన 187వ జన్మదిన వేడుకల సందర్భంగా తనకు అవార్డు అందజేసినట్లుగా తెలిపారు.

నడిగూడెం : బృందావనపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న జీవీ.కిరణ్మయిని సావిత్రీబాయిపూలే ప్రజాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెను ఎమ్మార్సీ కార్యాలయంలోఘనంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎండి.సలీం షరీఫ్, టీఎస్‌యూటీఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి, మండల అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనంతగిరి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయ్ పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కేఏ మంగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న ఏ.ధనలక్ష్మిని యూటీఎప్ నాయకులు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ధనలక్ష్మికి సావిత్రీబాయ్ పూలే అవార్డును ప్రదానం చేసి సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, హర్షవర్ధన్, రాజు, హమీద్, బ్రహ్మయ్య, వాణి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

మునగాల : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పలు ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నాడని మండల రైతు సమన్వయ సమితి సమన్వయ కర్త సుంకర అజయ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.55వేల చెక్కును తాడువాయికి చెందిన సిర్రా నాగయ్యకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వి.యుగంధర్ రెడ్డి, ఎం.లక్యానాయిక్, చెవులు లక్ష్మయ్య, పాల్గొన్నారు.

జనం కోసం ఉద్యమించాలి

నడిగూడెం : జనం కోసం ఉద్యమించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల బతుకులు మారుతాయని అనుకుంటే దానికి భిన్నంగా టీఆర్ఎస్ పాలన ఉన్నదని ఆరోపించారు. ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కాసాని కిషోర్, నాయకులు జె.నర్సింహారావు, గార్లపాటి రామిరెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కొరట్ల శ్రీనివాస్, వీరాంజనేయులు, లతీఫ్‌బాబు, సయ్యద్ హుస్సేన్, హనీఫ్ పాల్గొన్నారు.

News Box

గ్రామజ్యోతి సభ్యులకు అవగాహన

కోదాడఅర్బన్ : కోదాడ మండల పరిధిలోని కాపుగల్లులో గురువారం గ్రామజ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామజ్యోతి కమిటీలకు పారిశుద్ధ్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం అంశాలపై అధికారులు సూరేపల్లి రాజేష్, మీసాల భగత్‌లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్, కార్యదర్శి ఎర్రయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రాబ్యాంక్‌లో ఆధార్ సెంటర్ ప్రారంభం

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని ఆంధ్రాబ్యాంక్ మెయిన్‌బ్రాంచ్‌లో ఏర్పాటు చేసిన నూతన ఆధార్ కార్డుల సెంటర్‌ను గురువారం మున్సిపల్ కమిషనర్ కందుల అమరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులకు వచ్చే ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంక్ చీఫ్ మేనేజర్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కేంద్రంలో కొత్త ఆధార్ కార్డులు జారీ చేయడంతో పాటు తప్పులు, తేడాలు ఉంటే సవరించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్యాంక్ సిబ్బంది, పాల్గొన్నారు.

ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించాలి

మునగాల : ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నందున రైతులు ఆటోమాటిక్ స్టార్టర్లను తొలగించాలని విద్యుత్‌శాఖ ఏఈ నర్సింహానాయక్ కోరారు. ఈ మేరకు గురువారం ముకుందాపురంలో రైతులకు సర్పంచ్ దాసరాజు రాధ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు హజరైన టీఆర్ఎస్ నాయకుడు, గ్రామస్తుడు ముస్కుల సైదిరెడ్డి తనకున్న నాలుగు ఆటోమేటిక్ స్టార్టర్లను విద్యుత్ శాఖ సిబ్బందికి స్వచ్ఛందంగా అందచేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, విద్యుత్ సిబ్బంది కనకయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

జేసీకి వినతుల వెల్లువ

నడిగూడెం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి గురువారం జేసీ సంజీవరెడ్డి వచ్చిన సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు. నడిగూడెంకు చెందిన రంగారావు, బృందావనపురానికి చెందిన గోపాల్‌రెడ్డి తమ భూ సమస్యలను పరిష్కరించాలని జేసీని కోరారు. సంబంధిత రెవెన్యూ అధికారులు స్పందించడంలేదని దృష్టికి తీసుకెళ్లారు.

గ్రంథాలయాభివృద్ధికి నిధులు మంజూరు

మునగాల : మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం అభివృద్ధి పనుల నిమిత్తం కలెక్టర్ కె.సురేంద్రమోహాన్ సీబీఎఫ్(క్రూషియల్ బాలెన్సింగ్ ఫండ్)నిధుల నుంచి రూ.3.30లక్షలు మంజూరు చేసినట్లు గ్రంథాలయాధికారిణి దేవబత్తిని లలితాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రహరీ, రెండు టాయిలెట్లు నిర్మాణం కోసం ఈ నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి



కోదాడఅర్బన్ : కోదాడ మండల పరిధిలోని తొగర్రాయిలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రూరల్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం సుమారు 70సంవత్సరాల వృద్ధుడు మూడునెలల క్రితం తొగర్రాయికి వచ్చాడు. గ్రామంలో యాచక వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి గ్రామంలోని బస్టాండ్ వద్ద మృతి చెందిన విషయాన్ని గ్రామస్తులు గమనించి రూరల్ పోలీసులకు సమాచారమందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతడి మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ సంఘనటపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలని కోరారు.

హలో సాక్షి..

తిరుమలగిరి 9010009974, తుంగతుర్తి 9705346259, నూతనకల్ 9705346256, నాగారం 9948303832, అర్వపల్లి 9705346251, మద్దిరాల 9550434781

సాక్షి సూర్యాపేట

మన తుంగతుర్తి

శుక్రవారం | జనవరి | 5 | 2018



ఆటోలతో ఉపాధి

- బస్సులు లేని గ్రామాలకు అవే దిక్కు
- రవాణా సులభతరం.. గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలదే హవా
- ఉపాధి పొందుతున్న నిరుద్యోగులు

నూతనకల్ : నిరుద్యోగ యువతకు ఆటోలు ఉపాధిగా మారాయి. రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామాలకు ఆటోలు ప్రధాన రవాణా సౌకర్యం. మరోవైపు గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యంతో పాటు ప్రజల అవసరాలను తీర్చిడంలో ఆటోలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే అంశం క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోకపోవడంతో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రవాణా రంగంలో ఆటోల పాత్ర రోజు రోజుకూ పెరిగిపోతుంది. మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆవాస ప్రాంతాలతో కలిపి సుమారు 400వరకు ఆటోలు ఉన్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో రైతులు, చిన్న వ్యాపారస్తులకు వీటి అవసరం ఎక్కువ. ఆటో నడిపే వారు రోజుకు ఖర్చులు పోను రూ.300ల నుంచి రూ.500ల వరకు సంపాదించి కుటుంబాలను పోషిస్తున్నారు.

నిరుద్యోగులకు బాసటగా...

గ్రామాల్లోని యువకులు పదోతరగతి, ఇంటర్, డిగ్రీ ఫెయిలైన వారితో పాటు పాసైన కొంత మంది యువకులు జీవనోపాధి కోసం ఏలాంటి ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల సహకారంతో ఆటోలు కొనుగోలు చేసి నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందుతున్నారు. మండలంలో చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం కొన్ని గ్రామాలకు అడపాదడపా బస్సులు నడపడంతో ప్రజలుఆటోలనుఆశ్రయిస్తున్నారు.

రవాణా సులభం...

గతంలో ప్రజలు తమకు అవసరమైన వస్తువులను ఎడ్లబండ్లు, సైకిల్ రిక్షాలపై సరుకులు తరలించే వారు ప్రస్తుతం దుకాణాల నుంచి ఆటోల ద్వారా నేరుగా ఇండ్ల వద్దకే సరుకులు చేర్చడం వలన ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా తమ అవసరాలను తీర్చుకుంటున్నారు.



చిల్పకుంట్లలో బస్టాండ్ వద్ద నిలిచిన ఆటోలు

ఆటోనడిపి కుటుంబాన్ని పోషిస్తున్నా..



నాతో పాటు ఎంతో మంది యువకులు ఆటోలను నడుపుతూ కుటుంబాలను పోషిస్తున్నాం. ఉద్యోగాలు రాక ఆటోతోనే జీవనోపాధి పొందుతున్నాం. ప్రభుత్వం రాయితీలను కల్పించి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలి.

\- పులుసు రవి, చిల్పకుంట్ల



తిరుమలగిరి: మామిడాల ఆవాస పరిధిలోని హేమ్లా తండా ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ లేకపోవడంతో పాఠశాల ఆవరణలోకి పశువులు, మేకలు వస్తుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. అధికారులు స్పందించి గోడను నిర్మించాలని కోరుతున్నారు.

ఫొటో పంపినవారు : అబ్బాస్, మామిడాల

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

న్యూస్ బాక్స్

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజీవ్‌సాగర్

తిరుమలగిరి : సామాజిక సేవలో జాగృతి సభ్యులంతా భాగస్వాములవ్వాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజీవ్‌సాగర్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు యువకులు తెలంగాణ జాగృతిలో రాజీవ్‌సాగర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాగృతి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా కన్వీనర్ ఉపేందర్‌రావు, జిల్లా యూత్ కన్వీనర్ రంజిత్ గౌడ్, గఫార్‌ఖాన్, కేతిరెడ్డి సతీష్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

వ్యవసాయానికి 24గంటల విద్యుత్ నిలిపివేయాలి



మాట్లాడుతున్న బుచ్చిబాబు

నాగారం: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సామాజిక, భౌగోళిక పరిస్థితులు తెలుసుకోకుండా ఆనాలోచితంగా ప్రవేశపెట్టిన 24గంటల విద్యుత్‌ను వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల బుచ్చిబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 24గంటల విద్యుత్ ప్రవేశపెట్టిన నాలుగు రోజుల్లో బోర్లు ఆగి పోతున్నాయన్నారు. 24గంటల విద్యుత్‌తో భూగర్భ జలాలు అడుగంటి, బోరుబావులు వట్టిపోతాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకొని 12గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు పి.శ్రీను, తొడుసు లింగయ్య, బుర్ర మహేందర్, యారాల ఇంద్రాసేనారెడ్డి, భిక్షం, వీరమల్లు, వీరస్వామి, ఉపేందర్ పాల్గొన్నారు.

దొరల పాలనను అంతమొందించాలి



మాట్లాడుతున్న బూడిద భిక్షమయ్యగౌడ్

తుంగతుర్తి: దొరల పాలనను అంతమొదించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాంరెడ్డి దామోదర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన ఎల్‌డీఎంఆర్‌సీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పార్టీని కార్యకర్తలు బూత్‌లెవల్ నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో 31 రిజర్వు నియోజకవర్గాల్లో ఎల్‌డీఎంఆర్‌సీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు, ఎల్‌డీఎంఆర్‌సీ రాష్ట్ర ఇన్‌చార్జి ప్రసాద్, రాష్ట్ర కో కన్వీనర్ కల్పన, రాష్ట్ర నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి, ఎల్‌డీఎంఆర్‌సీ నియోజకవర్గ ఇన్‌చార్జి చకిలం రాజేశ్వర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెవిటి వెంకన్నయాదవ్, గుడిపాటి నర్సయ్య, వడ్డెపల్లి రవి, రాజయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అజయ్, రాంబాబు పాల్గొన్నారు.

2019లో కాంగ్రెస్‌దే విజయం

తిరుమలగిరి: 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆయన ఎల్‌డీఎమ్మార్సీ సమావేశానికి వెళ్తున్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు స్వాగతం పలికారు.

'చలో హైదరాబాద్'కు తరలిరావాలి

అర్వపల్లి : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే నాన్ టీచింగ్ సిబ్బంది, వర్కర్ల వేతనాల పెంపు కోసం ఈనెల 12న ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ యూనియన్ మండల నాయకులు పాల్వాయి ఎల్లమ్మ కోరారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కేజీబీవీల్లో పనిచేస్తున్న సిబ్బంది, వర్కర్లకు నెలకు రూ.18వేలు చెల్లించాలని, ఈఎస్ఐ, ఈపీఎఫ్ అమలు చేయాలన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

మద్దిరాల: డప్పు, చెప్పు కుట్టే దళిత కార్మికులకు సంబంధించిన రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దంతాల వెంకటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరిగే తరగతులకు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జిల్లా మహిళా అధికార ప్రతినిధి పాల్వాయి సుజాత, భిక్షం, అంజయ్య, భిక్షం పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశించినా విచారణ చేపట్టడం లేదు

అర్వపల్లి : మండలంలోని కొమ్మాల పంచాయతిలో నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన విచారణకు ఆదేశించినా విచారణ అధికారి ఇంత వరకు రాలేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ దరూరి యోగానందచారి చెప్పారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత నెల 20న కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా 20న తిరుమలగిరి ఈఓపీఆర్డీని విచారణ అధికారిగా నియమించారని కాని విచారణ ఇంత వరకు మొదలు కాలేదన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు ఎ. రాజేందర్‌రెడ్డి, నాయకులు బి. శ్రీనివాస్, ఎస్. సుదర్శన్, శేఖర్, వెంకన్న పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ సర్వే



ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నాయకులు

తిరుమలగిరి: గ్రామాల్లో, తండాల్లో సమస్యలు పరిష్కరించడంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి కడెం లింగయ్య ఆరోపించారు. పార్టీ ఆధ్వర్యంలో ఈదులపర్రె తండా, జలాల్‌పురం, మామిడాల గ్రామాల్లో ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకున్నా బిల్లులు రావడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సంకెపల్లి సత్యనారాయణరెడ్డి, మల్లయ్య, ఎం.లక్ష్మి, ఎర్ర గణేష్, శ్రీను, నాగరాజు, సోమ్లానాయక్, చంద్రయ్య పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

12
మన తుంగతుర్తి
సాక్షి సూర్యాపేట
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



మల్లేశ్వరి : మిడిల్ క్లాస్ అబ్బాయి
వెంకటేశ్వర : హలో

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

నాగారం: అనారోగ్యానికి గురైన వారికి సీఎం రిలీఫ్‌ ఫండ్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని శాంతినగర్‌లో పస్తాల గ్రామానికి చెందిన మొలగూరి భిక్షం ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో బాధితుడికి మంజూరైన రూ.12వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్‌ను బాధితులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని అంబయ్య, నాయకులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పానుగంటి నర్సింహ్మారెడ్డి, శోభన్‌బాబు, రమేష్, దోమల బాలమల్లు, కేశగాని అంజయ్య, అంజయ్య పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

విద్యాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మనీషా

అర్వపల్లి : విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో టీపీటీఎఫ్ క్యాలెండర్లు, డైరీలను ఆమె ఆవిష్కరించి మాట్లాడుతూ.. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అమలుకు ప్రభుత్వ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలు, టీపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు దబ్బేటి అంజయ్య, జిల్లా కార్యదర్శి పగిళ్ల సైదులు, మండల అధ్యక్షుడు డి.యాదగిరి, కేవీఎస్‌రెడ్డి, లింగ య్య, ఎ. శ్రీధర్, గురుప్రసాద్, భిక్షం, మధుసూధన్‌రావు, మం జుల, కవిత, అంజలి, రమణకుమారి, సునిత పాల్గొన్నారు.

రబీ పంటకు నీటిని విడుదల చేయాలి

తుంగతుర్తి: ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేసి రైతాంగాన్ని అదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రైతాంగం ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తారని ఆశించి ఎక్కువ పంటలను సాగుచేస్తున్నారని, నీటిని విడుదల చేయకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు అంతయ్య, వెంకట్, విష్ణుమూర్తి, లింగమూర్తి, నారాయణ పాల్గొన్నారు.

బాలికల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్

నాగారం: బాలికల ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుందని హెచ్‌ఎం మూషం మురళి అన్నారు. గురువారం మండల పరిధిలోని పసునూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మార్షల్‌ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులు మార్షల్ ఆర్ట్స్‌ను ఉపయోగించుకొని మనోధైర్యంతో ముందుకెళ్లాలన్నారు. పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థినులకు మూడు నెలల పాటు కరాటేపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్షల్ శిక్షకులు పోతరాజు, మల్లేష్, ఉపాధ్యాయులు ఎం.సౌజన్య, ఆర్.సైదులు, మల్లయ్య, ముంతాజ్ బాను, వెంకట్‌రెడ్డి, అవిలయ్య, శ్రీదేవి పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నాగారం: పీఆర్‌టీయూ–టీఎస్ 2018 సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను పీఆర్‌టీయూ–టీఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పాశంవిజయయాదవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, సర్పంచ్ సావిత్రి, హెచ్‌ఎంలు సుధాకర్‌రావు, రేణుక, రామతార, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు మురళి, శ్రీకాంత్, జిల్లా నాయకులు అంజద్, నాగయ్య, రమేష్, మండల శాఖ అధ్యక్షుడు పాలబిందెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నాగారంలో..



నూతనకల్‌లో..

నూతనకల్: విద్యా, ఉద్యోగ రంగాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ టీఎస్‌దే కీలక పాత్ర అని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తంగెళ్ల జితేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బాషనపల్లి మల్లయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి వెంకటయ్య, వీరమల్లు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో..

తిరుమలగిరి: 2018 టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, ఉపాధ్యాయ సంఘం నేతలు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్.సోమయ్య, కార్యదర్శి సీహెచ్.సోమయ్య, కోటయ్య, ఉపేందర్‌రావు, యాదగిరి, వీరన్న, సాయిలు పాల్గొన్నారు.

తరగతి గది ప్రారంభం

తుంగతుర్తి: దాతలు సహకారంతో పాఠశాలలో అదనపు తరగతి గదిని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మోతె సత్తెమ్మ తన భర్త మోతె వీరమల్లు జ్ఞాపకార్థం నిర్మించిన తరగతిని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.నాగయ్య, దాయం విక్రంరెడ్డి, హెచ్‌ఎం ప్రసాద్‌రావు, తునికి సాయిలు, రాజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వన నర్సరీ ప్రారంభం

మద్దిరాల: మండల కేంద్రంలోని వడ్డాణం మధుసూధన్‌కు చెందిన వన నర్సరీని సింగిల్‌విండో చైర్మన్ ఎస్‌ఎ.రజాక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా ఈ నర్సరీ నుంచి హరితహారానికి సంబంధించిన మొక్కలను పెంచి అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంపాక మంజులసైదులు, ఎంపీటీసీ గూడ అన్నమ్మశివలింగారెడ్డి, వడ్డాణం మధుసూధన్, బూతం ప్రశాంత్‌యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య, డీఎస్.ముదిరాజ్, కొడగాని వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లు నిలిపివేయాలి

నూతనకల్: ప్రభుత్వం 2018–19 విద్యాసంవత్సరానికి గాను జనవరి నెలలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకోవచ్చనని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాక లింగయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ శక్తులను అభివృద్ధి పర్చడానికి ముందస్తు అడ్మిషన్లను తీసుకోవచ్చని అనుమతి ఇవ్వడం వలన ప్రభుత్వ పాఠశాలలు మూతబడే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చకిలం కవిత, ఎం. నాగన్న, కె. యోగానందచారి, సాహెబ్‌అలీ, చంద్రశేఖర్ రెడ్డి, వెంకన్న, భిక్షం, సుధాకర్ పాల్గొన్నారు.

Zone Guide

టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న వెంకట్

నూతనకల్: తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా కిరణ్, ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, శేషమ్మ, కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా బాబురావులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ అలీ, లింగయ్య, సైదులు, శోభన్ పాల్గొన్నారు.

నేడు అర్వపల్లికి ఎమ్మెల్యే కిశోర్ రాక

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం మండలంలో పర్యటించనున్నారని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుంట్ల సురేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. రామన్నగూడెంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించి, అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారన్నారు. అనంత రం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నారు.

నేటినుంచి క్రికెట్ పోటీలు

మద్దిరాల: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని రెడ్డిగూడెంలో ఆర్‌సీసీ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని యూత్ ఆర్గనైజర్ బర్పటి రవి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ క్రీడోత్సవాలకు గ్రామాల్లో ఉన్న యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కూజ యాదగిరి, మారెల్లి యాకయ్య, దామోదర్‌రావు, ఆర్గనైజర్లువినోద్, బి.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి



తుంగతుర్తిలో రాస్తారోకో చేస్తున్న నాయకులు

తుంగతుర్తి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం ఖాసీం డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్‌ల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం గత 20ఏళ్లుగా పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు, నాయకులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు రవికుమార్, శ్రీకాంత్, రాంబాబు, నాగార్జున, శ్రీనివాస్, నరేష్, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు.

నూతనకల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు పాల్వాయి పరుశరాములు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం నిర్వహిస్తున్న ఉద్యమాలను అనిచివేయడంలో భాగంగానే మంద కృష్ణను అరెస్టు చేసి జైల్‌లో పెట్టారన్నారు. ప్రభుత్వం స్పందించి ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవి, దేవకుమార్, వెంకన్న, రమేష్, వెంకటనర్సు పాల్గొన్నారు.